తెలుగు భాషకు శాస్త్రీయ పునాది వేసిన దార్శనికుడు సీపీ బ్రౌన్

జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : తెలుగు భాషాపరిశోధన మరియు గ్రంథ పరిష్కరణకు సుస్థిరమైన మార్గంవేసిన మహనీయుడు, తెలుగు భాషకు శాస్త్రీయ పునాదివేసిన దార్శనికుడు సిపి బ్రౌన్ అని,అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోని అందరూ తెలుగులో సంతకం పెట్టి భాషాఔనిత్యాన్ని చాటి చెబుదామని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు.చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 227వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరెట్ పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ డా ఎన్.ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ పిఓ సి. యస్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నాగేశ్వరావు లతోకలసి సి.పి. బ్రౌన్ చిత్రపఠానికి జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించిన బ్రౌన్, ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారిగా పనిచేస్తూనే, మాతృభూమి కాని తెలుగు భాషకు అపారమైన సేవచేశారన్నారు. 1817లో ఈస్ట్ ఇండియా కంపెనీలో చేరిన బ్రౌన్, 1820లో కడపలో డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తున్న సమయంలో తెలుగు నేర్చుకోవడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించి, తెలుగు నేర్చుకోవడానికి సరళమైన, శాస్త్రీయమైన పద్ధతి లేకపోవడం చూసి చలించిపోయారన్నారు. ఈలోటును పూడ్చేందుకే ఆయన తన జీవితాన్ని తెలుగు పరిశోధనకు అంకితం చేశారు. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, వాటిని పరిష్కరించి, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ప్రచురించారు, తెలుగు భాషకు ఒక స్థిరమైన, శాస్త్రీయమైన నిఘంటువు, వ్యాకరణం ఏర్పడటానికి ఆయన మార్గదర్శకత్వం వహించారన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన సేవలు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. అటువంటి వారి అడుగుజాడల్లో మనం అడుగులు వేసి ముందుకు సాగాలని అందుకు మనమందరం ఈ రోజు నుండి తప్పక తెలుగులో సంతకం చేయాలన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

ప్రజాకవి అందెల ఎల్లయ్య మృతి సాహితీ లోకానికి తీరని లోటు

విశాలాంధ్ర - పార్వతీపురం : తెలంగాణకు చెందిన ప్రజాకవి అందెల ఎల్లయ్య (64) మృతి సాహితీలోకానికి తీరని లోటని ప్రముఖ కథారచయిత గంటేడ గౌరునాయుడు అన్నారు. సోమవారం అందెలమృతి తెలిసిన వెంటనే ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాటకి అందెలు తొడిగి చిందులేయించిన అందెశ్రీ ఇకలేడని తెలిపారు. ప్రజాకవి ఎల్లయ్య కూలిచేసుకుంటూ, గొడ్లను కాసుకుంటూ సాగించిన జీవన విధానం, జీవితాన్ని జానపదపాటలుగా మలిచి పాడటంతో రెండు రాష్ట్రాల్లో ఎంతోగుర్తింపును పొందారని తెలిపారు. జయ జయహే, పల్లె నీకువందనాలమ్మో, మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు అనే గేయాలతో అందరిని ఆకట్టుకున్న ప్రజా కవి ఎల్లయ్య మృతి రెండురాష్ట్రాల్లో సాహిత్యానికి తీరనిలోటన్నారు. ఆయన మృతిపట్ల స్నేహ కళాసాహితికు చెందిన పలువురు రచయితలు, గాయకులు,కవులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి జిల్లా కన్వీనర్ ఆర్‌విఎస్ కుమార్ తదితరులు కూడా ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

భక్తుల రద్దీ దృష్ట్యా ఏర్పాట్లు ఉండాలి : రూరల్ సీఐ రంగనాథం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : కార్తీక మాసంలో భక్తుల రద్దీ దృష్ట్యా మండలంలో ప్రసిద్ధిగాంచిన పలు శైవ క్షేత్రాల వద్ద ఏర్పాట్లు కూడా పూర్తిస్థాయిలో ఉండాలని, ఎక్కడా కూడా దైవదర్శన విషయంలో భక్తులు ఇబ్బందులు పడకూడదని, ప్రధానంగా వృద్ధులు, గర్భిణీలకు ప్రత్యేక ఏర్పాట్లు క్యూలైన్లు ఉంచాలని రూరల్ సిఐ రంగనాథం ఆదేశించారు. మండలంలోని అడ్డాపు శీల గ్రామం లో స్వయంభుగా వెలిసినటువంటి శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయాన్ని కార్తీక మాసం సందర్భంగా సోమవారం అయినా పరిశీలించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో క్యూ లైన్ ల నిర్వహణ, దర్శనానికి పట్టే సమయం వృద్ధులు గర్భిణీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసుకుంటున్న చర్యలు జాగ్రత్తలపై దేవాదాయ శాఖ మరియు ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. స్వామివారి దర్శనానికి గంటల కొలది సమయం పట్టకుండా ఏర్పాట్లు చేయాలని, అలాగే క్యూలైన్లో నిరీక్షించే మహిళలకు త్రాగునీరు మజ్జిగ వంటివి సరఫరా అయ్యేటట్లు కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీపారాధన సమయంలో కూడా మహిళలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని అగ్ని ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఉండడంతో దీపాలు వెలిగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మరింత ముఖ్యంగా ఆలయాల వద్ద రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగతనాలు చిన్నపిల్లల అపాహరణ జరిగే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ భక్తులకు ఇబ్బందులు కలక్కుండా ముందుకు సాగాలని ఎస్సై సంతోషి కుమారి సూచించారు. పుణ్యమాసంలో వనభోజనాలు విహారయాత్రలు అధికంగా జరుగుతాయి ని ఇవి విషాదానికి దారితీయకుండా హెచ్చరిక బోర్డులు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయాలన్నారు.

మన్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - సీతంపేట : మండలంలో సోమ వారం విజయనగరం జిల్లా రాజం నగర పంచాయతీ పొనుగుటి వలస గ్రామస్తులు శాసపు వెంకటరమణ విశ్రాంతి వ్యవ సాయ అధికారి వారి సతీమణి భవాని ఆధ్వర్యంలో సీతం పేట మండలం దోనుబాయి గ్రామపంచాయతీలో పేద గిరిజ నులకు వృద్ధులకు చలికాలం సందర్భంగా ఉచితంగా దుప్పట్లు, చీరలు, దోమతెరలు, బిస్కెట్ ప్యాకెట్స్ 150 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ యూత్ లీడర్ కూరంగి అజయ్ కుమార్ మాజీ ఎంపీటీసీ నిర్మల, సత్యనారాయణ ధూప కళ్యాణి శాసపు రాజశేఖర్, సర్పంచ్ కె.వెంకనాయుడు మరియు గ్రామ పెద్దలు సమక్షంలో పంచడం జరిగినది గ్రామ పెద్దలందరూ రాజాం నగర పంచాయతీ వాసి సాసపు వెంకటరమణ శ్రీమతి భవానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ముగిసిన రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

విశాలాంధ్ర - సీతానగరం : 69వ ఏపీ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ చెస్ ఛాంపియన్ షిప్ 2025-26 పోటీలు(అండర్ 14, 17, 19 బాల, బాలికలు) మండలంలోని జోగింపేట ప్రతిభకళాశాలలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో, కేజీబీవీ విద్యా సంస్థలలో గత మూడు రోజులుగా జరుగాయి. రాష్ట్రస్థాయి నుండి పెద్దఎత్తున పోటీలలో పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొనడంతో జోగమ్మపేట కళకళ లాడింది. రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు ఆన్లైన్‌లో జరగడం, నిర్వాహకులు పూర్తిస్థాయిలో ఇంటర్నెట్ సౌకర్యాలు ఏర్పాటుచేయకపోవడం, క్రీడాకారులకు, వారి తల్లిదండ్రులకు మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో చాలా ఇబ్బంది పడ్డారు. రాష్ట్ర స్థాయి క్రీడల నిర్వహణ పట్ల క్రీడాకారుల తల్లిదండ్రులు అసంతృప్తి కూడా వ్యక్తం చేశారు. ఏదేమైనాఇక్కడ జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలలో మూడువిభాగాల్లో బాలురు 15 మంది, బాలికలు 15 మంది జాతీయ స్థాయికు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు, తహసిల్దార్ ప్రసన్న కుమార్, ఎంపిడిఓ వెంకటరావు, ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణలు, పిడిలు, డ్రిల్ మాస్టర్లు, ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

మా గ్రామానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించండి

విశాలాంధ్ర - జియ్యమ్మ వలస : సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మా గ్రామాలకు బస్సు సౌకర్యం పునరుద్దరించాలంటూ రావివలస లఖనాపురం గ్రామాల తరుపున పెద్దబుడ్డిడి గ్రామ పెద్దలు కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అయితే గతంలోమా గ్రామానికి నాగూరు తురకనాయుడు వలస లఖనా పురం రావివలస మీదుగా బస్సు సౌకర్యం ఉండేదని అంతేకాకుండా మా గ్రామంలోనే నైట్ హాల్ట్ కూడా ఉండేదని తెలియజేశారు. కాగా రోడ్లు బాగాలేవని మా గ్రామానికి బస్సు సౌకర్యం నిలుపుదల చేశారని కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రోడ్లు బాగానే ఉన్నాయని తెలియ జేస్తూ తమ గ్రామానికి బస్సు సౌకర్యం పునరు ద్ధరించాలని పలుమార్లు ఆర్టీసీ అధికారులను విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని తెలియ జేస్తూ తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిం చాలంటూ కలెక్టర్‌ను వేడుకొన్నారు. ఈ కార్య క్రమంలో పెద్ద బుడ్డిడి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు సీమల బాబు భువన మోహనరావు పిఏసి ఎస్ మాజీ ఉపాధ్యక్షులు బలిమి వెంకటరమణ రెడ్డి తబిటి నాయుడు జడ్పీ హైస్కూల్ చైర్మన్ కర్రి నారం నాయుడు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మార్మోగిన కుంబిడి

విశాలాంధ్ర - వీరఘట్టం : మండలంలోని కుంబిడి ఇచ్చాపురం గ్రామంలో వెలసిన ఎండ మల్లేశ్వర స్వామి స్వయంబు శివ లింగాన్ని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ దర్శించుకున్నారు. ఎండలు మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, శివ నామ స్మరణలో, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. కార్తీక 3వ సోమవారందర్శించుకున్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్ పేట గ్రామానికి చెందిన బుడం కాయల వెంకట్రావు వాళ్ళ అన్నగారు అయినటు వంటి మాజీ కన్వీనర్ బుడంకాయల శంకర్రావు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కురుపాం ఎంఎల్ఏ తోయక జగదీశ్వరి సోమవారం నాడు వెంకట్రావు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. కన్వీనర్ అడ్డాకుల నరేష్ మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు తెలుగుదేశం సీనియర్ కార్యకర్త బుడంకాయల ఆనందరావు బీజేపీ కన్వీనర్ కద్రక అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీని జయప్రదం చేయండి : మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర - సాలూరు : కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో రేపు ఉదయం ప్రజా ఉద్యమం పేరట నిర్వహించబోయే నిరసన ర్యాలీకి పేదలపక్షాన నిలిచే ప్రజాస్వామ్య వాదులంతా రాజకీయాలకు అతీతంగా ర్యాలీలో పాల్గొనాలని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు. నిరసన ర్యాలీ శాంతియుతంగా వైకాపా కార్యాలయం నుండి బోసు బొమ్మ మీదుగా శివాలయం వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిపించాలన్నారు. సోమవారం తన నివాసంలో నిరసన ర్యాలీ పోస్టర్ ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య రంగాన్ని చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి సర్కార్ దెబ్బతీస్తుందన్నారు. ముఖ్యమంత్రి గా 14 సంవత్సరాల కాలంలో చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజ్ కూడ నిర్మించలేకపోయారన్నారు. కేవలం ఐదేళ్ళ పరిపాలన కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ 17 నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు.గత ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ వర్తింపజేయడమే కాకుండా రోగి ఆసుపత్రి లో ఉన్నరోజుల్లో ప్రతిరోజుకి 250 రూపాయలు చొప్పున అందించే వారన్నారు. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడిన వారికి అవసరమైన మందులు ఇంటికి చేరవేసేవారన్నారు.కూటమి ప్రభుత్వం లో రోగులకు అటువంటి సదుపాయం లేక ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. పేదవానికి ప్రైవేటు వైద్యం అందని ద్రాక్ష గా మిగిలిన నేపథ్యంలో వైద్య కళాశాలలు ఏర్పాటుతో ఆ సమస్య తీరుతుందని ప్రజలంతా భావించారని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రైవేటు వారికి అప్పగించాలని నిర్ణయం తీసుకోవటంతో పేదలకు ఉన్నత వైద్యం అందని ద్రాక్షే అవుతుందన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను మేధావులు, ప్రజా స్వామ్య వాదులంతా వ్యతిరేకిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత బాగా పెరిగిందన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయం పై ప్రభుత్వం వెనక్కి తగ్గేవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ప్రైవేటీకరణ వలన ప్రైవేటు వ్యక్తులు నియంత్రణలో బోధనా కళాశాలలు ఉండటంతో వైద్య చికిత్సలు ఖరీదవుతాయన్నారు.తమ పెట్టుబడిని రాబట్టుకోవడానికి రోగులపై అధిక భారాన్ని మోపుతారన్నారు. కోవిడ్ లాంటి ఆరోగ్య విపత్తు సమయంలో తమ సామాజిక బాధ్యతలు నుండి తప్పించుకునే అవకాశం ఉందన్నారు. ప్రైవేటీకరణ వలన జరిగే నష్టాన్ని ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, మేధావులు గుర్తించి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ నిలుపుదల చేసేవరకు వైకాపా చేస్తున్న పోరాటానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వంగపండు అప్పలనాయుడు, గిరిరఘు, సువ్వాడ. భరత్ శ్రీనివాస్, గొర్లె మాధవరావు, కాకిరంగా, చొంగల లక్ష్మణ, నెమిలిపిట్ట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రజల హక్కు..!

కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు..!

విశాలాంధ్ర - పాడేరు : పాడేరు మండలం గబ్బంగి పంచాయతీ పనస పల్లి గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు,ఎంపీ డా"గుమ్మ తనూజ రాణి అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ పాడేరు మాజీ శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అరకు మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లా అనురాధ పాడేరు అరకు నియోజకవర్గాల పరిశీలకులు ఏడువాక సత్యారావు నాయకులు హాజరై సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ అనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యం విద్య పట్ల విప్లవం తీసుకొచ్చి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని, తరువాత తండ్రి బాటలో నడుస్తూ రాష్ట్ర ప్రజలకు మంచి సేవలు అందించాలని జగన్మోహన్ రెడ్డి విద్య మెరుగైన వైద్యం ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని మంచి మనసుతో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే అది చూసి జగన్మోహన్ రెడ్డి కి మంచి పేరు వస్తుందని భయంతో ఈరోజు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటికరణ చెయ్యడానికి ఈ కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. అందుకు ప్రైవేటీకరణకు అడ్డుకోవడానికి ప్రజలు స్వచ్ఛం దంగా పాల్గొని సంతకాలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,స్థానిక సర్పంచ్ గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీ దూసురు సన్యాసయ్య,, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్గన్న దొరా,జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ,సర్పంచులు వంతాల రాంబాబు, వనుగు బసవన్న దొరా, ఎంపీ టీసీలకే రామకృష్ణ పాత్రుడు, సీనియర్ నాయకులు ముదిలి సత్యనారాయణ, గల్లెలి లింగమూర్తి, సిరాగం దశమూర్తి, మోద బాబురావు, వంతాల నరేష్ బాబు, ధన్నేటి పలసి రాంబాబు, పాంగి రాజేష్, కోడా సుశీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయండి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని కురిడి పంచాయితీ పితమరిగూడ గ్రామంలో సోమవారం ఆయన సందర్శించి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరం అక్టోబర్ నెల నాడు నేడు పథకం ద్వారా సుమారు 14 లక్షలతో అంగన్వాడి భవనం నిర్మాణం చేయుటకు ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. భవన నిర్మాణం పూర్తి చేయుట గత్తేదారులు తీసుకొని మధ్యలోనే అసంపూర్తిగా వదిలేసారని చెప్పారు. దీంతో అంగన్వాడి కేంద్రం లేక అంగన్వాడికి వెళ్లే చిన్నారులు అద్దె తీసుకున్న ఇరుకు గదిలోనే ఉండే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంట్రాక్ట్ తీసుకుని అంగన్వాడి కేంద్రం నిర్మాణ దశలో అసంపూర్తిగా వదిలేసిన గత్తేదారులపై చర్యలు తీసుకోవాలని, అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ అధ్యక్షుడు త్రినాథ్, గిరిజన సంఘం నాయకులు ముకుంద్, రామ్ చందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంకాడ పంచాయతీ కూటమి సభ్యుల సమావేశం

విశాలాంధ్ర - జికే వీధి : గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, జనసేన పంచా యతీ అధ్యక్షులు ఊలం ఈశ్వరరావు ఆధ్వ ర్యంలో కూటమి సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా కూటమి పార్టీలు బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేసేసి కూటమి సభ్యుల విజయానికి దోహదపడాలని అన్నారు. అలాగే టిడిపి జిల్లా ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు బూత్ కన్వీనర్లుగా నియమించుటకు చర్చించడం జరిగిందన్నారు.అలాగే గతంలో మంజూరు కాబడిన పంచాయతీ నిధుల పై చర్చించడం జరిగింది. స్పందనలో పెట్టిన దరఖాస్తు పై విచారణ జరిపించాలని ఈ సమా వేశంలో కూటమి సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముట్టడం లక్ష్మణరావు, గ్రామ కమిటీ కార్యదర్శి ముట్టడం రాజారావు, తెలుగు యువత ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్, యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, బూత్ కన్వీనర్ సడ్డ బుజ్జి పడాల్, జనసేన పంచాయతీ ప్రధానకార్యదర్శి జర్త బాబురావు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి గర్భిణీలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - దేవీపట్నం : రామకృష్ణ మిషన్ రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో సోమవారం దేవి పట్నం మండలం ఇందుకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్ఫోసిస్ వారి ఆర్థిక సహాయం తో మాత శిశు సంరక్షణ పథకం ద్వారా గర్భిణులకు బాలింతలకు 0.3 సంవత్సరాలు పిల్లలకు 200 పౌష్టికాహారా కిట్లును మరియు మందులు పంపిణీ చేసినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామీ పరిజ్ఞేయానంద జీ మహారాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోరామకృష్ణ మిషన్ డిస్పెనరీఇన్చార్జి, స్వామి లోకమాయానందజి మహారాజ్, స్వామి ఆర్చనానంద జీ మరియ ఇందుకూరుపేట, కొండమొదలు మెడికల్ ఆఫీసర్లు తాళ్లూరి డేవిడ్, చదలవాడ నాగార్జున సుబ్రహ్మణ్యం శ్రీనివాస్ దొర, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు భగీరథ రాజు, రాఘవరావు, శ్రీనివాస్ శ్రీకాంత్, రావిపాటి గోవిందు పాల్గొన్నారు కార్యక్రమంలో తల్లులుకు, బిడ్డలకు, ఆరోగ్యంపై విలువైన సలహాలు, సూచనలను స్వామీ లోకమయనందని , స్వామీ ఆర్చనందజి టెలియజేశారు. రామక్రిష్ణ మిషన్ క్యాంప్ కో ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్ రామకృష్ణ మిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారానికి టీడీపీ నాయకులు తరలిరావాలి

విశాలాంధ్ర - కొయ్యూరు : పాడేరు నియోజకవర్గం కుమ్మరి పుట్టులో జరిగే దిల్ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలిరావాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో దొరబాబు మాట్లాడుతూ పాడే నియోజకవర్గ ఐదు మండలాల్లో ఉన్న వివిధ కమిటీలు సభ్యులు పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలోకుమ్మరిపుట్టిలో జరిగే కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు, సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో బాలారం గ్రామ కమిటీ అధ్యక్షుడు బంటు లక్ష్మణ్ బూధ రాళ్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు కూని శెట్టి చంద్ర రావు, బకులూరు అధ్యక్షుడు పోట్టిక అర్జున్, యూత్ ఇన్చార్జి పంద్రా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కాఫీ కార్మికులకు కనీస వేతనం అమలు

విశాఖ ఏపీఎఫ్‌డిసి కాఫీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సత్యాంజనేయ

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : ఏ.పీ.ఎఫ్.డి.సి అధి కారులతో కాఫీ కార్మి కుల సమస్యలపై విశాఖ ఏ.పీ.ఎఫ్.డి.సీ. కాఫీ వర్కర్స్ యూని యన్ (ఏ.ఐ.టి.యు.సి. అనుబంధం)తో చింత పల్లి డివిజనల్ మేనేజర్ కార్యాలయం వద్ద చింతపల్లి, పాడేరు, ఆర్.వి.నగర్, నర్సీపట్నంల డివిజన్ మేనేజర్లతో సోమవారం చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా విశాఖ ఏ.పీ.ఎఫ్.డి.సీ. కాఫీ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి. అనుబంధం) గౌరవ అధ్యక్షులు కె.సత్యాంజ నేయ మాట్లాడుతూ గతంలో కాఫీ పండ్ల సేకరణ చేసే కార్మికులకు రోజు కూలీ 320.99 పైసలు ఇచ్చేవారని అయితే గతంలోని కూలి రేట్లు కనీస వేతన పెంచాలని అనేక దఫాలుగా ఏ.ఐ.టి. యు.సి. పోరాటాలు నిర్వహించిందని ఆ పోరాటాల ఫలితంగా కనీస వేతనం 350.82 పైసలు పెరిగిందని అన్నారు. నాలుగు డివిజన్ల మేనేజర్లు కూడా కనీస వేతనం అమలు చేస్తామని తెలియజేయడంతో యూనియన్‌తో జరిగిన చర్చలు సఫలమయ్యాయని సత్యాంజనేయ అన్నారు. ఈ చర్చల కార్యక్రమంలో జ డివిజనల్ మేనేజర్లతో పాటుగా అసిస్టెంట్ ఎస్టేట్ మేనేజర్స్, ఏ.ఐ.టి.యు.సి. యూనియన్ నాయకులు అమర్, సత్తిబాబు, దేవరాజు, భీమలమ్మ, ఉదయ్, కుమార్, టిసుబాబు, చినప్పన్న, సురేష్, భీమరాజు, తౌడయ్య, నరసింహమూర్తి, కాంతామణి పాల్గొన్నారు.

13న కొయ్యూరు మండల కార్యవర్గ, సమితి సమావేశం

విశాలాంధ్ర - కొయ్యూరు : ఈ నెల 13న కొయ్యూరు మండలం కర్రిక పాలెంలో సీపీఐ పార్టీ మండల కార్యవర్గ, సమితి సమావేశం మండల కార్యదర్శి ఉల్లి సూరి బాబు అధ్యక్షతన నిర్వ హించ డం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరవు తున్నారు కావున మండల కార్యవర్గ సమితి సభ్యులు తప్పక హాజరు కావాలని సూరిబాబు కోరారు.

జడ్డంగిలో ముమ్మర వాహన తనిఖీలు

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజ వొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ గౌరీశంకర్ ఆధ్వర్యంలో జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ చినబాబు పర్యవేక్షణలో జడ్డంగి చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా వాహన దారులు రహదారి భద్రతా నియమాలను పాటించకపోవడం గమనించి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చలాన్లు విధించబడినాయి, అలాగే, వాహన దారులకు రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్ వాహన పత్రాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతి వేగంగా డ్రైవ్ చేయడం వంటి చర్యలపై హెచ్చరించారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకై సహకరించాలి

విశాలాంధ్ర - హుకుంపేట : పార్టీలతో ఎటు వంటి సంబందలు లేకుం డా అధికారులు నాయకులు కలిసి అభివృద్ధి పనులుపై కృషి చేయాలని ఉమ్మడి జిల్లా చైర్మన్ సుభద్ర పిలుపు నిచ్చారు. సోమవారం నిర్వ హించిన మండల అధ్యక్షులు ఎంపిపి కూడా రాజుబాబు అధ్యక్ష తన నిర్వహించిన సర్వసభ సమావేశనికి ముఖ్యఅతిధిగా ఆమె పాల్గొన్నారు. ముందుగా ఆమెకు సర్పంచ్లు, ఎంపిటిసిలు కలిసి బొకే ఇచ్చి సన్మనం కార్య క్రమంచేసారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోని రాక ముందు అన్నేక హామీలు ఇచ్చిన వటి హామీలు అమలు చేయటంలో నిరక్ష్యం చేస్తుందని ఆమె తెలిపారు, గత ప్రభుత్వం హయంలోని అనుకోన్న సమాయంలోనే రైతులకు అన్ని సందుపయలు కల్పించిందని ఆమె అన్నారు, హైడ్రో పవర్ ప్రోజెక్టు నిర్మాణాలు పైన ప్రతి నేతలు కూడా వ్యతి రేఖించాలనీ ఆమె కోరారు. విద్యా,వైద్యపైన పెదలకు దూరం చేయటనికే ప్రభుత్వ ఒక్క లక్షయ మని ఆమె తెలిపారు. దీనికి పార్టీల తో సంబందం లేకుండా ప్రతి ఒక్కరు ఉద్యమం చేయవలసిన అవసం ఉందని ఆమె కోరారు, మండల కేంద్రంలోని గిరిజన నేతరులు అక్రమంగృహలు నిర్మాణాలు చేస్తున్న లబ్ధిదారుల పైన ఎల్ టి ఆర్ కేసు లు నమోదు చేయాలని సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె అన్నారు. ఈ విషయం పైన నాయకులు ప్రశ్నించే పరిస్థితులు ఉన్నాయని సర్వసభ సమావేశానికి సంబంధిత మండల స్థాయి అధికా రులు రాలేదని అన్నారు. సమావే శనికి దూమ్మ కోట్టిన ఏ టి డబ్ల్యూ పై మండల అధికారులకు కలెక్టర్ దృష్టికు తీసుకెళ్లాలని ఆమె కోరా రు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకలు అధి కారులు, నాయకులు కలిసి అమలు చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రమాదేవి, ఎఓ సత్యనా రయణ, పంచాయతీ రాజ్ ఇంజీ నిరింగ్ అధికారి ఎస్ సంజీవరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ధ్రువ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ జెఈ జగదీష్ బాబు, ఎంఈఓ1 చెల్లయ్య ఆర్ఐ సీతమ్మ, వైస్ ఎంపిపిలు గంజాయి సుశీల,ఎస్ కొండలరావు, ఎంపిటీసి కోమ్మ రమ, స్థానిక సర్పంచ్ పూర్ణిమ్మ తదితరులు పాల్గోన్నారు.

స్వామిత్వ సర్వే ప్రక్రియ వేగవంతంగా జరగాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ఆస్తిపై యజమానికి పూర్తి హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం చేపట్టిన స్వామిత్వ ప్రక్రియ వేగవంతంగా జరగాలని డిఎల్‌డివో అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వామి త్వ పురోగతిని పరిశీలిస్తూ, స్థానిక కార్యాలయంలో వివిధ సచివాలయ పరిధిలో గల డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులు తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వేగవంతంగా జరగాలని ఇందులో వివిధ శాఖల అధి కారులు చిత్తశుద్ధిగా పాల్గొనే ప్రక్రియను వేగవంతం చేయా లన్నారు. ఇది పూర్తయితే ఆయా యజమానికి ప్రభుత్వం నుంచి పూర్తి హక్కు పత్రాలు అందు తాయని ఇది ఎంతగానో ఆ కుటుంబానికి దోహద పడుతుందని వివరించారు. ఈ సమావేశానికి తన ఎంపీడీవో సత్యంతో పాటు డిఎల్పిఓ నాగభూషణరావు డిప్యూటీ ఎంపీడీవో పాపారావు పాల్గొన్నారు.

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను విజయవంతం చేయండి



విశాలాంధ్ర - బెలగాం : భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకను ఈనెల 15వ తేదీన పార్వతీపురం గిరిజన సామాజిక భవనంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 1875 నవంబర్ 15న బెంగాల్ ప్రెసిడెన్సీలో రాంచి జిల్లా ఉలిహాతు గామంలో సుగుణ ముండా, కర్మిహతు దంపతులకు జన్మించాడని. 19వ శతాబ్ది చివర రోజులలో నేటి జార?ండ్ (బీహార్) అటవీ ప్రాంతాలలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సహస్రాబ్ది (మిలీనేరియం) ఉద్యమానికి సారథ్యం వహించాడని, బ్రిటిష్ వారి దాష్టికాలకు 1900 సంవత్సరం జూన్ 9న రాంచి సెంటర్ జైల్లో వీరమరణం పొందా డన్నారు. ఈరోజున భగవాన్ బిర్సాముండా 150వ జయంతి వేడుకలు పురస్కరించుకుని పార్వతీపురం మన్యం జిల్లాలో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా వ్యాప్తంగా వున్న ఆదివాసి సంఘాలు/ సంస్థలు/ వ్యక్తులు కలిసి తమ తమ అనుభవాలను కలిపి ఐక్యతతో ఐదు షెడ్యూల్లో పొందుపరిచిన ప్రత్యేక హక్కులు, రక్షణలు, స్వయం పాలన సాధించడానికి గాను జిల్లాలో షెడ్యూల్ తెగలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, పరిష్కార మార్గాలను చర్చించడం, తదుపరి నిర్ణయాలు భవిష్యత్తు కార్యాచరణ రూపొందిచడం లక్ష్యంగా పెట్టుకుందని కావున వీటి పరిష్కారంకై కృషి చేసుకోవాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీగా పార్వతీపురం జిల్లా శాఖ మిమ్ములను సాధారంగా ఆహ్వానిస్తుందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గతంలో నూటికి నూరు శాతం ఉద్యోగాలు కోసం ఉండిన జీవో 3 పోయిందని ఇటీవల డిఎస్సీలో 2025 ఎస్టీ పోస్టులు ఇతరులకు వెళ్ళిపోయాయని ఎల్.టి.ఆర్ చట్టం రద్దు చేయించుటకై గిరిజనేతరులు సుప్రీంకోర్టులో వేసిన కేసు నడుస్తుందని నేడో రేపో అదికూడా పోతుందన్నారు. షెడ్యూల్ ఏరియాలో 1.1/2 సెంటు పొజిషన్ పట్టా ఇవ్వండని సిఎంఓ నోట్ 14.6.2022 ఇచ్చిందని ఇవన్నీ ఒక్కొక్కటి పోతే 5వ షెడ్యూల్ పోయినట్లేనని ఇక 5వ షెడ్యూల్ కోల్పోతే రేపటికి ప్రత్యేక పరిపాలన ప్రత్యేక హక్కులు ప్రత్యేక రక్షణలు ప్రత్యేక భూభాగం కోల్పోతామన్నారు. ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చట్టం, దొంగ/బోగస్ ఎస్టీ సర్టిఫికేట్లతో రిజర్వేషన్ దోపిడీ వాటి నివారణ/రద్దుకై న్యాయ పోరాట కార్యాచరణ ప్రణాళిక జీఓ 3 రద్దుతో ఇటీవల 2025లో ఆదివాసీ నిరుద్యోగులకు జరిగిన తీవ్ర నష్టం ఐదో షెడ్యూల్ ప్రాంతాల ఉపాధి కల్పన %ఉ% ఉద్యోగ నియామక చట్టం కోసం డిమాండ్, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చితే నిజమైన ఆదివాసీలకు జరిగే తీవ్ర ముప్పు, కులాంతర వివాహాలు ద్వారా ఎస్టీలుగా చలామణి అయ్యి ఆదివాసి హక్కులు చట్టాలు స్వాహా తదితర అంశాలపై చర్చించుటకు తీర్మానాలకు ఆదివాసి విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావి, మహిళా, గిరిజన సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు శ్రేయోభిలాషులు ఆదివాసీ ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా గిరిజన సహకార సంస్థ (జిసిసి) డివిజనల్ మేనేజర్ జె. రామారావు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జనరల్ సెక్రటరీ దుక్క సీతారాం, నాయకులు కొండగొర్రె జయన్న, పల్ల సురేష్, ఇంటికుప్పల రామకృష్ణ, ఆరిక చంద్రశేఖర్, జట్ల బంగారురాజు, చెల్లూరు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ డీఈఓను నియమించాలి



విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ డిఈఓ ను నియమించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు మల్లేష్, యామిని, పివి రమణతో కలిసి సోమవారం విజయవాడ కమీషనర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కార్యాలయంలో(విద్యా భవన్) అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో వరుసగా మూడు సార్లు నిలిచిన జిల్లాకు రెగ్యులర్ డిఈఓ లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ డిఈఓను నియమించాలని డిమాండ్ చేశారు.

హైస్కూల్ విద్యార్థినులకు 20 సైకిళ్ల పంపిణీ



విశాలాంధ్ర - బెలగాం : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా పార్వతీపురం బ్రాంచ్ హైస్కూల్‌లో విద్యార్థినులకు 20 సైకిళ్లను అందజేసింది. విద్యార్థుల అభివృద్ధికి, వారి ప్రయాణ సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ఈ సహకారం అందించినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బొబ్బిలి రీజినల్ మేనేజర్ బి.బి సాహు సహకారంతో ఈ సైకిళ్ల పంపిణీ జరిగింది. సమావేశంలో స్కూల్ హెడ్ మాస్టర్ వరప్రసాద్ తో పాటు ఎస్బిఐ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బొబ్బిలి రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ సువేందు శేఖర్ జెనా, మేనేజర్ ప్రవీణ్ కుమార్, పార్వతీపురం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మాధవ్ రంజన్ దత్త, జిల్లా ఎల్డీఎం విజయ్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. ?సైకిళ్ల పంపిణీ అనంతరం, విద్యార్థులకు ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన అంశాలైన ఆన్‌లైన్ ఫ్రాడ్స్, సైబర్ సెక్యూరిటీ గురించి అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా, విద్యార్థుల అభివృధికి తమవంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్.పి ఎస్వీ మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్, ఎ.ఎస్.పి మనీషా వంగలరెడ్డి సూచనల మేరకు శక్తి టీమ్ ఆదివారం పార్వతీపురంలోని గవర్నమెంట్ బ్రాంచ్ స్కూల్, వేదాంత జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్ 1972, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈగిల్ మరియు బాల్య వివాహం 1098, డయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం, ఆన్ లైన్ మోసాలు తగు జాగ్రత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని మార్చి 13న శక్తి యాప్ లాంచ్ చేయడమైనదని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి శక్తి మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), మహిళా కానిస్టేబుళ్లు నిర్మల, పద్మ, పార్వతీపురం శక్తి టీం పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేపడుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డికు ఎఐఎస్ఎఫ్ వినతి



విశాలాంధ్ర - బెలగాం : అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్) నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.ప్రభాకర్ రెడ్డిని కలసి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ 2026-27 విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి. రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, కొన్ని సంస్థలు అవి పట్టించుకోకుండా ముందుగానే అడ్మిషన్లు ప్రారంభించడం, అధిక ఫీజులు వసూలు చేయడం, తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడం వంటి చర్యలు కొనసాగిస్తున్నాయని, ఇది విద్యార్థుల హక్కులను ఉల్లంఘించడమే కాకుండా, ప్రభుత్వ నియమాలను సవాల్ చేయడమేనని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలంటే, ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై తక్షణ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. పాలకొండలో భాష్యం స్కూల్ అండర్ కన్స్ట్రక్షన్ లో ఉన్నప్పటికీ స్కూల్ నడిపించడానికి ఎలా అనుమతి ఇచ్చారో అర్థం కావడం లేదన్నారు. విద్యార్థులకు ఏం జరిగినా బాధ్యత విద్యాశాఖ అధికారులే అని అన్నారు. జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని గమనించి, సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు వికాస్, బుజ్జి, చరణ్, నాని తదితరులు పాల్గొన్నారు.

పీఎం జన్మన్ బిల్లులు తక్షణమే చెల్లించాలి



విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలో పీఎం జన్మన్ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఆదివాసి గిరిజనసంఘం ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం జరిగినది. సోమవారం గిరిజన సంఘం కార్యా లయం నుండి స్థానిక తహసీ ల్దారు కార్యాలయం వరకు చేపట్టిన ర్యాలీలో, పీఎం జన్మన్ ఇండ్ల బకాయిలు తక్షణమే చెల్లించాలి, ఉపాధి హామీ పథకం నుండి రావలసిన పెండింగ్ బిలులు, ర్హులైన గిరిజనులు అందరికీ గృహాలు మంజూరు చేయాలి, బిల్లులు చెల్లించడంలో అధికారుల చేతివాటం విడనాడాలని పెద్ద ఎత్తున నినా దాలు చేశారు, తహసీల్దారు అందుబాటులో లేకపో వడంతో స్థానిక విఆర్ఓ కృష్ణకుమారికి మెమోరణం అందజేశారు. అనంతరం గిరిజన సంఘం అధ్యక్ష, కార్య దర్శులు తాపుల క్రిష్ణరావు, పాంగి సోమన్న, మాట్లా డుతూ పీఎం జన్మన్ గృహాల బిల్లులు చెల్లించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. కొత్త ఇల్లు నిర్మాణం కోసం ఉన్న ఇల్లు తీసేసి గిరిజనులు చిన్న, చిన్న గుడి సెలు వేసుకొని కాలం గడుపుతిన్నా రని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మెంథా తుఫానులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గృహాలు నష్టపో యిన లబ్ధిదారులకు ప్రభుత్వంబిల్లులు చెల్లించకుండా ప్రజలు గృహాలు ఎలా కట్టుకుంటారని వారు ప్రశ్నించారు. తక్షణమే పెంచిన లక్ష రూపాయలు లబ్ది దారుల ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం నుండి రావలసిన డబ్బు ఇప్పటికీ ఒక్క రూపాయికుడా ఇవ్వలేదన్నారు. పూర్తయిన ఇండ్లకు బిల్లులు చెల్లించకపోడం దారుణం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లబ్ధిదారులకు రావలసిన మొ త్తం బకాయిలు తక్షమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్య దర్శి వి.లక్ష్మణ్ రావు, గిరి జన సంఘ నాయకులు అప్పల కొండ పడాల్, తోపాటు వివిధ గ్రామాలకు చెందిన పీఎం జన్మన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

గిరిజన సమస్యలు సకాలంలో పరిష్కరించాలి



విశాలాంధ్ర - సీతంపేట : ఐటిడిఏలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 54 మంది గిరిజన ప్రజలు హాజరై తమ సమస్యలపై వినతులు సమర్పించారు. ఐటీడీఏ ఈఈ రమాదేవి, డిప్యూటీ డిఈవో జి.రామ్ మోహన్ రావు అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సమస్యలను సకాలంలో పరిష్కరించి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. సీతంపేట మండలం చిన్నరామ గ్రామానికి చెందిన బిడ్డిక శ్రీరాములు అన్నదాత సుఖీ భవ డబ్బులు ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు. పాతపట్నం మండలం గులిమిసింగిగూడ గ్రామానికి చెందిన సరస్వతి హౌసింగ్ కొరకు పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. సారవకోట మండలం సింగంవలస గ్రామానికి చెందిన బొమ్మాలి జయలక్ష్మి మేకల లోన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కొత్తూరు మండలం కోతంగూడ గ్రామానికి చెందిన సవర సురేష్ సిసి రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణం చేయాలని వినతి పత్రం సమర్పించారు.సీతంపేట మండలం మోహన్ కాలనీ గ్రామానికి చెందిన సవర సరస్వతి కుట్టుమిషన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.కొత్తూరు మండలం ఇరపాడుగూడ గ్రామానికి చెందిన సవర పాల్గునరావు పంచాయతీ భవనము, కమ్యూనిటీ భవనము, అంగన్వాడి భవనాలు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. భామిని మండలం గజపతినగరం గ్రామానికి చెందిన పత్తిక కమలమ్మ రేషన్ కార్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, డీఈ నాగభూషన్, పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డిఈ రాధారాణి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు పౌష్టికాహారం అవసరం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గర్భిణీలో రక్తహీనత నివారణ కోసం పౌష్టికాహారం ఎంత దోహదపడుతుందని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వో పద్మావతి. సోమవారం మండలం లోని బంద లుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షల కోసం పీహెచ్సీ వస్తున్న రోగుల వివరాలు, వారికి అందుతున్న సేవలు పై ఆరా తీశారు. గర్భిణీలు రక్తహీనత లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. పీఎం పీఎం ఎస్ఎంఎస్ లో భాగంగా పీహెచ్ సీను సందర్శించి రికార్డులను తనిఖీలు చేశారు ఇందులో భాగంగా ముఖ్యంగా ఓపి రిజిస్టర్ తో పాటు, గర్భిణీల నమోదు అబా ఐడి ప్రక్రియ ,మలేరియా జ్వరాలు వ్యాప్తి గురించి నిర్మూలన గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పీహెచ్సీ వైద్యులు శంకర్రావు తో పాటు సిబ్బంది ఉన్నారు.

సర్పంచ్ బాబూరావుకు పరామర్శ

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రపరిధిలోగల పెదగూడ పంచాయితీ గూ డమలిపుట్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక సర్పంచ్ మండి బాబూ రావును అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు గుమ్మ తనుజ రాణి అరకు ఎమ్మెల్యే రేగం మచ్చలింగం తో సోమవారం తన స్వగ్రాహానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలన్నారు. తమ ఆరోగ్య పరిస్థితులను తెలియజేస్తూ ఉండాలని అలాగే వైఎస్ఆర్ పార్టీ అండగా ఉంటుందని ఆమె ధైర్యాన్ని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు (రెడ్డి) కొండబాబు సింహాచలం మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి విక్కీ సింగ్ వితరణ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోనీ విక్టోరియా మాంటిసోరి హైస్కూల్ ప్రిన్సిపల్ విక్కీ సింగ్, వైస్ ప్రిన్సిపల్ రూబీ సింగ్, మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన ముత్యాల జయలక్ష్మి భర్త లక్ష్మణరావు, కోట్ల రమణయ్య, రమణమ్మ వారికి చెందిన ఇండ్లు ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయినందున వారికి దుస్తులు, ఒక్కొక్క కుటుంబానికి రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం వితరణగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, దాతలు, ఆపదలో ఉన్నవారికి మానవత దృక్పథంతో చేయూతని అందించాలని వారు కోరారు.

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : పేద ప్రజలు ఆపదలో ఉంటే నేనున్నాను అని ఆదుకోవడం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు సోమవారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నిధులు అందజేయడం జరుగుతుందని అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట కు చెందిన పత్తిక అశ్విని కుమారి కి 43,119/- రూపాయల చెక్కును ఎమ్మెల్యే గారు అందజేశారు. చెక్కు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అద్దాకుల నరేష్, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, మాజీ ఎంపిటిసి మండంగి ప్రసాద్ రావు, నాయకులు తోయక కామేష్, జయంత్, సొనేల రామారావు, అప్పలస్వామి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం



విశాలాంధ - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం పనసభద్ర పంచాయతీ దుగ్గేరు గ్రామంలో ఈరోజు మండలలో వ్యవసాయాధికారిని చింతల భారతి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించారు. ముందుగా వ్యవసాయ అధికారిని చింతల భారతి, గ్రామ సర్పంచ్ సీదరపు నాగేశ్వరావు కలసి రిబ్బన్ కట్ చేసి, అమృత భూమి ఆర్గానిక్ నేచురల్ బయో ఇన్పుట్స్ మరియు అవుట్ పుట్ సెంటర్ ప్రారంభించారు వారు మాట్లాడుతూ సహజ సిద్ధంగా పండించిన ఆహార ఉత్పత్తులనే తిందాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందామని, ప్రకృతి వ్యవసాయం ప్రతీ ఒక్కరు చెయ్యాలని సూచించారు. ఈ షాపులో అన్నీ రకాల ప్రకృతి వ్యవసాయ కషాయాలు, ద్రావణాలు, పసుపు పల్లాలు, నీలం పల్లాలు, జీవామృతం కవర్లు, ఘన, ద్రవ జీవామృతం, నవ ధాన్యాలు, ఆర్ డి ఎస్ విత్తనాలు, కూరగాయలు, దేశీ విత్తనాలు, ఎస్ టూ ఎస్ కిట్స్ అన్ని రకములు లభించును. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెన్నెల, ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జి ఉర్లక నాగార్జున, గ్రామ పెద్దలు వేగుల వీరాభోగం, పోతుల దుర్గారావు, షాపు యజమాని దీసరి వెంకటరావు, ఐసిఆర్పీలు రెడ్డి సుందరరావు, కొండతామర అప్పలరాజు, సీదరపు పాపారావు, ఊయక భగత్, మచ్చ చంటి, రైతులు పాల్గొన్నారు.

శివాలయ ప్రాంగణంలో మహా అన్నదానం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతా రామరాజు జిల్లా మండలం లోని వడ్డిగూడెం గ్రామం నందు వెలసియున్న శ్రీ సతి పార్వతి రుద్ర కోటేశ్వరస్వామి శివాలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా కడుపు రాము సావిత్రి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాము దంపతులు అన్నారు. మండలం లోని చుట్టుప్రక్కల నుండి పలు గ్రామప్రజలు, అయ్యప్ప స్వామి, భవాని మాత భక్తులు అధిక సంఖ్యలో అన్నదానం లోపాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి పార్వతీ పరమేశ్వరుల కృపకు పాత్రుల య్యారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, దుర్గామాత భక్తులు పాల్గొనడం విశేషంగా చెప్పుకోవచ్చు. పురాతన కాలం నుండి ఉన్న ఈ శివాలయంలో ఇలాంటి కార్యక్రమాలు జరగటం మంచి శుభ పరిణామం అని భక్తులు, గ్రామస్తులు ఆ పుణ్య దంపతులకు భగవంతుని కృపాకటాక్షాలు నిండుగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.

న్యాయ చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - కురుపాం : న్యాయ చట్టాలు పై ప్రతీ ఒక్క పౌరునికి అవగాహన తప్పనిసరి గా పొందాలని కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సౌమ్య జోస్పిన్ సూచించారు. జాతీయ ఉచిత న్యాయ సేవా దినోత్సవం పురష్కరించుకుని కురుపాం కోర్ట్ ఆవరణలో న్యాయ చట్టాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయ చట్టాలపై, పౌర హక్కుల పైన అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన మధ్యవర్తులు న్యాయ వాదులు పలు న్యాయ పరమైన అంశాలపై చైతన్య పరిచారు. ఎఎస్ఐ నర్సింహులు, పోలీసు సిబ్బంది , కక్షిదారులు పాల్గొన్నారు.

500 గిరిజనుల ఉన్న తాండాలను, గూడ్యాలను పంచాయితీలుగా చేయాలి



విశాలాంధ్ర - బెలగాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సమాఖ్య (ఎపిజిఎస్) ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో రాష్ట్ర గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ఎస్టీ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి గిరిజనులు పడుతున్న సమస్యలపైన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసినట్లు పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు తెలిపారు. 500 గిరిజనుల ఉన్న తాండాలను, గూడ్యాలను పంచాయితీలుగా చేయాలని, ఎస్టీ కార్పొరేషన్ ఐటిడిఎ ద్వారా బ్యాంక్ సొంత పూచీకత్తుపై రుణాలు ఇవ్వాలని, ఎన్.ఎస్.ఎఫ్, టిడిసి లాంటి పథకాలు తిరిగి ప్రవేశపెట్టాలని, ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చే ప్రయత్నం ఉపసంహరించుకోవాలని, ప్రతి జిల్లాలో ఎస్టీ అసెంబ్లీ రిజర్వ్ సీటు కేటాయించాలని, జిల్లాలో బోగస్ గిరిజనులు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని, ఎస్టీ స్టడీసర్కిల్ ఏర్పాటు చేయాలని, గిరిజనులకు పట్టణాలలో 3 సెంట్లు, గ్రామాలలో 5 సెంట్లు, సొంత ఇల్లులేని వారికి ఇంటిస్థలం ప్రభుత్వ ఇచ్చి ఇండ్ల నిర్మాణం ప్రభుత్వమే చేపట్టాలని, జిఓ నెం.3 పటిష్టంగా పునరుద్దరించాలని, బ్యాంకు రుణాలు 100 శాతం సబ్సిడీతో అందించాలని, 1/70 పకడ్బందిగా అమలవ్వాలని, అటవీ హక్కుల చట్టం పటిష్ఠంగా అమలు చేయాలని కోరుతూ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర కమిటీ సమితి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి హాజరై ధర్నా జయప్రదం చేయడం జరిగిందని ఈ ధర్నాకు ముఖ్య నాయకులు కార్యకర్తలు వైఎల్ ఆంజనేయులు, కారం దారయ్య, రాష్ట్ర గిరిజన సమాఖ్య బాధ్యులు కె. సత్యనారాయణ, శ్రీనివాసులు, రాములు, సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్, ఎక్స్ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సభ్యులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ మన్యం జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు జిల్లాలోని గిరిజనుల గురించి ఆశ్రమం పాఠశాలలు, ఉపాధ్యాయుల గురించి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత గురించి పౌష్టిక ఆహారం గురించి వారి యొక్క రిజర్వేషన్ల గురించి ఇళ్ల పట్టాల గురించి అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధర గురించి గురుకుల పాఠశాల విద్యార్థుల మరణాల గురించి కమిషనర్ కు వివరించినట్లు మన్మధరావు తెలిపారు. ధర్నాలో సిపిఐ పార్టీ పార్వతీపురం మండల కార్యదర్శి మర్రి సీతారాం దొర, పువ్వల ప్రసాద్, పి. నారాయణ, రంగయ్య, పొత్తు తోయిక తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

భక్తులతో కిటకిట లాడిన బౌడేశ్వర స్వామి దేవాలయం



విశాలాంధ్ర - చింతపల్లి : కార్తీక సోమవారం (మూడవ సోమవారం) సందర్భంగా అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లోని కిటుముల పంచాయతీ బౌడ గ్రామంలోని బౌడేశ్వర స్వామి దేవాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. సోమవారం తెల్లవారుజామునే ఆలయ ద్వారాలు తెరవగానే భక్తులు 'హరహర మహాదేవా' నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు. కార్తీకమాసంలో సోమవారాలు పవిత్రమైనవిగా భావించిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం 6 గంటలకల్లా శివాలయం వద్ద భక్తుల రద్దీ పెరిగి, ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. బ్రహ్మశ్రీ నాగేషు శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల నడుమ అభిషేకార్చనలు, రుద్రాభిషేకం, లింగాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం వంటి ద్రవాలతో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం జరిగిన మహానైవేద్యం, దీపారాధన, హారతులు భక్తులను భక్తిరసంలో ముంచేశాయి. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై, కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయంలో ప్రసారమైన శివకీర్తనలు, భజనలు, హారతులు భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలోకి తీసుకువెళ్లాయి. సుమారు రెండు వేలమందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోగా, ఆలయ నిర్వాహకులు అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం గ్రామస్తులు, యువకులు, వలంటీర్లు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో వందలమందికి పైగా భక్తులకు అన్నసమారాధన ఘనంగా నిర్వహించబడింది. భక్తుల సేవలో గ్రామ యువకులు, మహిళా సంఘాలు కూడా చురుకుగా పాల్గొన్నారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల దాకా అందరూ ఉత్సాహంగా పాల్గొని, కార్తీకమాస పవిత్రతను స్మరించుకున్నారు. బౌడ శివాలయం చుట్టుపక్కల శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించిన యువకులకు ఆలయ కమిటీ అభినందనలు తెలిపింది. రోజంతా భక్తుల రాక కొనసాగి, రాత్రి వరకు దీపాలతో దేవాలయం వీనుల విందుగా మెరిసింది.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం పట్టణ పరిధి మొత్తం మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని పార్వతీపురం పట్టణ ఎలక్ట్రికల్ ఎఈ సిహెచ్ దివ్య (ఎపిఈపిడిసిఎల్) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ ఆపరేషన్ వారి ఆదేశాల మేరకు కొత్తవలస 11కెవి ఫీడర్, గోపాల్ దాస్ పేట 11కెవి ఫీడర్ పైన ఉన్న వీధులకు ఆర్.డి.ఎస్.ఎస్ వర్క్స్ లో భాగంగా కొత్త లైన్లు పనులు జరుగుతున్న కారణంగా ఆ ఫీడర్ పైన ఉన్నటువంటి ఇందిరా కాలనీ, గంటా వీధి, చినమాదిగ వీధి, నిర్మలా కాలనీ, దేవాంగుల వారి వీధి, బంధం వారి వీధి, టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు, బరాటం వీధి, కంగటి వీధి, నెయ్యిల వీధి, బోటు వీధి, పాత బస్టాండ్, దంగిడి వీధి, అమ్మి గారి కోనేరు, ఎస్ఎన్ఎం నగర్, దుర్గ గుడి రోడ్డు, తూర్పు వీధి, కాకర్ల వీధి, గడి వీధి, కొత్త వీధి, రాయగడ రోడ్, వెంకటేశ్వర కాలనీ, గాసీ వీధి, పరమేశ్వరి నగర్, జట్టు ఆశ్రమం, సూర్య పీఠం వరకు కొత్తవలస మెయిన్ రోడ్, మణికంఠ కాలనీ, సాయిరాం కాలనీ, నవిరి, గిజబ కాలనీల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది కావున నవంబర్ 11వ తేదీ మంగళవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది కావున పురప్రజలు అంతరాయానికి సహకరించవలసినదిగా ఆమె కోరారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటుడిసిఆర్బీ ఎస్సై రమేష్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.12 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర - చింతపల్లి : 12 లక్షల రూపాయల నిధులతో చింతపల్లి పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలతలు అన్నారు. చింతపల్లి పంచాయతీ లోని పలు గ్రామాలలో సోమవారం 12 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎంపీటీసీ సభ్యులు దాసరి దారలక్ష్మి, సిహెచ్ జయలక్ష్మి లతో కలిసి శంకుస్థాపన చేశారు. మండల పరిషత్, చింతపల్లి గ్రామపంచాయతీ నిధులతో ఒక్కొక్క నిర్మాణానికి గాను సుమారు రూ.5 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా అంతర్ల కొత్తవీధి గ్రామంలో మురుగు కాలువల నిర్మాణ (డ్రైనేజ్) పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే సాయి నగర్ లో సుమారు 5 లక్షల రూపాయల నిధులతో మురుగు కాలువల (డ్రైనేజీ) నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా చింతపల్లి గ్రామంలో ఉన్న సామాజిక భవనం (కమ్యూనిటీ హాల్)నిర్మాణానికి సుమారు రెండు లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్స్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, రాష్ట్ర ఎస్ టి సెల్ ప్రధానకార్యదర్శి జల్లి సుధాకర్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి భూసరి కృష్ణారావు, వేములపూడి పరమేష్, సాగిన గంగన్న పడాల్, పిసా కమిటీ నాయకులు గబులంగి నాగేశ్వరావు, కవడం శివ సంతోష్, గ్రామ పెద్దలు, మునసబు కవడం రామ్ ప్రసాద్, కవడం సోమరాజు, కవడం కాసులమ్మ, మొట్టడం సోమేశ్, కవడం ఈశ్వరావు, కవడం బాబీ, కవడం లింగాలమ్మ, కవడం రాములమ్మ, కవడం పండు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండానే షాపింగ్ మాల్ నిర్మాణం

- మామూళ్ల మత్తులో మున్సిపల్ అధికారులు - ప్రజా సంఘాల ఆరోపణ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నిర్మిస్తున్న సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ మున్సిపల్ అనుమతులు రాకుండానే చకచకా నిర్మాణాలు పూర్తి చేసుకుంటుంది. ఈ అనధికార నిర్మాణాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ ఇటీవల పార్వతీపురం జిల్లా కేంద్రంలో అక్రమ నిర్మాణాలకు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.జిల్లా అధికార యంత్రాంగమంతా ఉన్నచోటే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతు న్నారంటే ప్రభుత్వ యంత్రాంగం ఎంత అచేతనంగా ఉందో అర్థం అవుతుందని విమర్శించారు.సుమారు 50 కోట్ల రూపాయల విలువైన 5,500 గజాల ఆర్టీసీ స్థలంలో కేవలం ఏడాదికి 1 లక్ష 20, వేల రూపాయల లీజు కు ఎలా మంజూరు చేసారని ప్రశ్నించారు.దీని వెనక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రజాధనాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులే ఈ రకంగా కార్పొరేటర్ సంస్థలకు ప్రభుత్వ ఆస్తులను దోచి పెడుతుండడం ఎంతవరకు సమంజసమన్నారు.భవన నిర్మాణాలు చేపట్టినప్పుడు ప్రాథమికముగా ఖాళీ స్థలం పన్ను మున్సిపాలిటీకి చెల్లించి, ప్రణాళిక విభాగ అధికారుల నుండి ప్లాన్ అప్రూవల్ తీసుకున్న తర్వాత నిర్మాణాలు చేపట్టాలని కనీసం ఖాళీ స్థలం పన్ను వేయకుండా, ఎలాంటి నిబంధనలు పాటించకుండా పట్టణ నడిబొడ్డున ఆర్టీసీ స్థలంలో సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ నిర్మాణం చేపడుతున్నారని దీన్నిబట్టి చూస్తే మున్సిపల్ అధికారులకు ఏమేర ముడుపులు అందాయో ఇట్టే అర్థం అవుతుందని ఆరోపించారు. సుమారు పార్వతిపురం మున్సిపాలిటీకి పది లక్షల రూపాయల ఆదాయానికి ఈ వ్యవహారంలో గండి పడిందని తెలిపారు. ఇలాంటి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షాపింగ్ మాల్స్‌లో అనుకోని ప్రమాదాలు జరిగితే దానికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించి మున్సిపల్ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని.అతి తక్కువ లీజుకు ప్రభుత్వ స్థలాన్ని సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ నిర్మాణానికి ఇవ్వడం పట్ల విచారణ జరిపి ప్రభుత్వ ఆదాయాన్ని పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, జిల్లా నాయకులు కే రామస్వామి,బి.వి.రమణ,పట్టణ నాయకులుపి సన్యాసిరావు,ఏస్ ఉమామహేశ్వరరావు,ఆర్ శ్రీదేవి, బి.లక్ష్మి, జి.కృష్ణ పాల్గొన్నారు.

రూ.18 లక్షల రూపాయలతో వీధి దీపాలు పంపిణీ

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ముంచంగిపుట్టు మండలంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో లో అరకు పార్లమెంట్ నియోజక వర్గ నిధులతో 18 లక్షల రూపాయలతో మండలంలో వీధి దీపాలు పంపిణీ చేసామని అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి గుమ్మ తనుజరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వారి ఎంపీ నిధులతో అరకు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలలకు తమ నిధులతో విధీ దీపాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో గల గ్రామ పంచాయతీలకు ఈ రోజు సుమారు 18 లక్షల రూపాయలతో కేటాయించిన వీధి దీపాలు పంపిణీ చేశామన్నారు. అనంతరం కార్యక్రమంలలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ మండలంలో ఎంపీ నిధులు మంజూరు చేసి వీధి దీపాలు పంపిణీ చేయడంతో మండల ప్రజానీకం తరుపున అరకు ఎంపీ శ్రీమతి గుమ్మ తనుజరాణి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సీతమ్మ వైస్ ఎంపీపీ భాగ్యవతి ఎంపీటీసీలు మజ్జి సుబ్బలక్ష్మి కోడా నబ్బో కిముదు రాములమ్మ గణపతీ కొండమ్మ పార్వతమ్మలు సర్పంచుల మండల పోరం అధ్యక్షులు వెంగడ రమేష్ వంతాల గంగాధరం నీలకంఠం పోర్తిమ్మ ముక్తమ్మ బంగారమ్మలు వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు నియోజక వర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు సందడి కొండబాబు మండల వైసిపి నాయకులు సీనియర్ నాయకులూ మత్యాలింగం గాసిరావు అర్జున్ జయదేవ్ జగన్నాథం సుభాష్ సన్యాసిరావు ముక్కి రాంప్రసాద్ కూడా పాపారావు తిరుపతి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రహదారులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న సిమెంటు రహదారి నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి అన్నారు. మండలం లోని లంబసింగి పంచాయతీలోని రింగుడు మెట్ట గ్రామంలో సిమెంటు రహదారి నిర్మాణ పనులకు మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకట గిరిబాబు, పీసా కమిటీ మండల కన్వీనర్ సరమండ నాగరాజు లతో కలిసి సోమవారం వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ15 వ ఆర్థిక సంఘం (15ఫైనాన్స్) నిధుల నుంచి సిమెంటు రహదారి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ రహదారి నిర్మాణాలు పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని, ఈ నేపథ్యంలో సిమెంటు రహదారులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు రావుల నూకరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు లోచల ప్రసాద్, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో రింగుడు మెట్ట గ్రామస్తులు పాల్గొన్నారు.

తాజంగి పీసా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

పీసా ఉపాధ్యక్షునిగా గోపాలకృష్ణ, కార్యదర్శిగా లవకుశ

విశాలాంధ్ర - చింతపల్లి : తాజంగి లో సోమవారం నిర్వహించిన పీసా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయిందని ఆ పంచాయతీ సర్పంచ్ వంతల మహేశ్వరి అన్నారు. గతంలో మూడుసార్లు ఎన్నికలు నిర్వహించి నప్పటికి సమన్వయం లోపం కారణంగా ప్రతిసారి వాయిదా పడిందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు అందరితో కలిసి చర్చించిన పిదప ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు కిముదు గోపాలకృష్ణ. సీసా లవకుశ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా తాజంగి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పడాల్ దాసు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్. వైసిపి నాయకులు కూటమి నాయకులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రహదారికి అడ్డంగా నేలకొరిగిన చింత చెట్టు

విశాలాంధ్ర - కురుపాం : మండలం లోని పి.లేవిడి-నీలకంఠపురం రహదారిలో కొండ బారిడి జంక్షన్‌లో భారీ చింత చెట్టు ఆర్అండ్‌బి రహదారికి అడ్డంగా సోమవారం ఉదయం నేలకొరిగింది. రాకపోకలు స్తంభించిపోయి ప్రజలు అవస్థలు పడ్డారు. గ్రామస్తులు, నీలకంఠ పురం పోలీసులు, ఆర్అండ్‌బి అధికారులు చెట్టు తొలగించటంతో రాకపోకలు కొనసాగాయి.

ఇంటి కోసం ఆవాస్ ప్లస్‌లో దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - జియ్యమ్మ వలస : మండలంలోని ఇల్లు లేని నిరుపేదలు ఎవరైనా ఆవాస్ ప్లస్ లో తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుంటేనే ఇళ్ళు మంజూరు కాబడతాయని గృహ నిర్మాణ శాఖ ఏఈ ఎల్ ఉమా మహేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాటా్లడుతూ గతంలో పీఎంఏవై గ్రామీణ లో దరఖాస్తు చేసుకుని ఇల్లు మంజూరు అయిన వారు కూడా ఈ ఆవాస్ ప్లస్ లోతప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు లేకపోతే ఇల్లు మంజూరు కావడం జరగదనిఅన్నారు. ఈ నెలాఖరులోగా లబ్ధిదారులు ఆధార్ కార్డు బ్యాంకు అకౌంటు రేషన్ కార్డు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఇంటి స్థలం పట్టా, పొజిషన్ సర్టిఫికెట్ లను సంబంధిత సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వద్దకు వెళ్లి ఫేస్ అతంటికేషన్ (ఆధార్ ముఖ ప్రామాణికరణ) ద్వారా ఆన్ లైన్ చేయించుకోవాలని ఆయన కోరారు.

ఆదర్శ పాఠశాలలో నీట్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం ఆదర్శ పాఠశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నీట్ /మెయిన్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ప్రోత్సాహార్థం యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక అధ్యయన మెటీరియల్‌ను అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి మాట్లాడుతూ ం "విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబరచాలని, సమయపాలనతో కృషి చేస్తే మంచి ఫలితాలు సాధించగలరని" సూచించారు. షేక్ గౌస్ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి అవకాశాలు కల్పించడమే మా సంస్థ లక్ష్యం. విద్య ద్వారా మాత్రమే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

రెవెన్యూ క్లినిక్ నిర్వహించిన జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్లు



విశాలాంధ్ర - పార్వతీపురం : పిజిఆర్ ఎస్‌లో రెవెన్యూపరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వేరేగా ఏర్పాటుచేసిన రెవెన్యూ క్లినిక్ సత్ఫలితాలను ఇస్తుంది. సోమవారం రెవెన్యూ క్లినిక్ ను జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి,పార్వతీపురం,పాలకొండ సబ్ కలెక్టర్ లు ఆర్ వైశాలి,స్వప్నిల్ జగన్నాథ్ లు నిర్వహించగా రెవిన్యూ పరమైన సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు తహాశీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

జన్ మన్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెంచిన నగదును తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర - చింతపల్లి : పాడేరు ఐటిడిఏ పరిధిలో మంజూరైన పివిటిసిలకు పీఎం జన్మన్ గృహ నిర్మాణ బకాయి బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు బిల్లులు వెంటనే చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్, మండల ప్రధాన కార్యదర్శి కార్యదర్శి సాగిన చిరంజీవి అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన (పివిటీజీ గ్రామాల్లో) 12 రకాల అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో వెనక బడిన పివిటీజి గ్రామాలకు అన్ని రకాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న పీఎం జన్ మన్ పథకంలో భాగంగా ఇల్లు లేని పివిటీజి కుటుంబలకు ఒక్కో ఇల్లు నిర్మాణానికి రూ .2..39 లక్షల యూనిట్ ధరతో ఇల్లు మంజూరు చేశారని అన్నారు., ఆదివాసీ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించిన యూనిట్ ధర ఇల్లు నిర్మాణానికి పెరిగిన సిమ్మెంటు, ఇసుక ధరలకు ఏ మాత్రం సరిపోదం లేదని భావించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇల్లు నిర్మాణానికి లక్ష రూపాయలు పెంచుతున్నట్టు ప్రకటించి జీవో విడుదల చేసిందన్నారు అయితే.జీవో విడుదల చేసి నెలలు కావస్తున్న ఇల్లు నిర్మాణాం చేసిన లబ్ధిదారు లకు ఏ ఒక్కరికి పెంచిన డబ్బులు జమ చేయలేదని, అన్నారు ప్రధాన మంత్రి జన్ మన్ యోజన లో గిరిజన పీవీటీజి గ్రామాలకు 11రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం కోసం ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని ప్రకటిస్తూ, గ్రామ స్థాయిలో ఇల్లులు తప్ప మిగిలిన 11 రకాల అభివృద్ధి కార్యక్రమాల ఊసే లేదన్నారు. పీవీటీజి గ్రామాల్లో అనుసంధాన రోడ్డు ,సీసీ రోడ్డు డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, సామాజిక భవనాలు, చెక్ డ్యామ్, అంగన్వాడీ భవనాలు, పోడు భూమి పట్టాలు పంపిణి మొదలైన అనేక కార్యక్రమాలు చేయాల్సి ఉంది.కాని ఏ ఒక్క గ్రామానికి మిగిలిన అభివృద్ధి కార్య క్రమాలు అమలు చేసిన దాఖలాలు లేవని వారు విమర్శించారు. పీఎం జన్మన్ పథకంలో ప్రకటించిన విదంగా పీవీటీజి గ్రామాలకు మిగిలిన 12 రకాల అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలనీ ,అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలు ఇల్లు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా అర్హులైన పివిటిజి గిరిజనులకు జన్ మన్ పథకంలో భాగంగా గృహాలు మంజూరు చేయాలని, అలాగే గృహాల నిర్మాణానికై రూ 10 లక్షలు వరకు పెంచాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో జీ దావీదు. జి బేసన్న. జి లక్ష్మణరావు జి రాంబాబు. ఎం.రాంబాబు. కే సింహాచలం. పీఎం జన్మన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా సాగుకు యువత దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - జీకే వీధి : గూడెం కొత్త వీధిమండల కేంద్రంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద 10 వ తేదీ న సీడీపీవో ఝాన్సీ బాయి ఆదేశాల మేరకు అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీ.కే.వీధి ఎస్ఐ సురేష్ పాల్గొని, మాట్లాడారు. మండలంలోని గంజాయి సాగు, రవాణా అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ శాఖకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. గంజాయి రవాణా, సాగువంటి కారణంగా గిరిజన యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గంజాయి మత్తులో యువత ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండే అంగన్వాడి కార్యకర్తలు దీనిపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. గంజాయి నిర్మూలన భాగంగా పోలీసు వ్యవస్థ కఠినంగా వ్యవహరిస్తుందని, దీనికి ప్రతి ఒక్కరూ బాధ్యత సహకరిస్తే గంజాయి సాగు, రవాణా అడ్డుకట్ట వేసేందుకు అవకాశం ఉందని చెప్పారు. గ్రామాల్లో అలాంటివి ఉంటే పోలీస్ శాఖ సమాచారం అందించాలని, గంజాయి నిర్మూలించుకుని, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు, పిఓసిఎస్ఓ చట్టాలపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కలిపిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులను వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - హుకుంపేట : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వాసభ్య సమావేశంలో, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వెతిరేక పోరాట కమిటి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ అనుమతులను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని వారు నిమోరణం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ కో- కన్వీనర్లు టి క్రిష్ణ రావు,బి కృష్ణం రాజు మాట్లాడుతూ, ఆదివాసుల ప్రత్యేక హక్కులు చట్టాలను తుంగలోతొక్కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్షంగా హైడ్రో పవర్ ప్రోజెక్టు నిర్మాణానికి అనుమతులు ఇచ్చి ఉందాని వారు అన్నారు. ప్రభుత్వం పవార్ ప్రజెక్ట్ కోసం ఆది వాసుల అభీష్టానానికి వెతిరేకంగా, 2,13,51,జీవోలను కూడా విడుదల చేసి ఉందని వారన్నారు. ఈ జీఓలు 1/70 చట్టం, పేసా చట్టం, అటవీ హ క్కుల చట్టానికి విరుద్ధం అని వారు అన్నారు. ఇప్పటికే ప్రభావిత ప్రాంతాల ఆదివాసీలు జిల్లా వ్యాపి తంగా అనేక నిరసన ప్రదర్శనలు, ఆందోళనలు చేపడున్నారన్నారు. అందులో భాగంగానే సోమవారం జరిగిన సర్వ సభ సమావేశంలో, పవర్ ప్రాజెక్ట్ అనుమతులు జీఓలు రద్దుచేయాలని తీర్మానం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం మండల నాయకులు వి లక్ష్మణ్ రావు, టి.అప్పలకొండ పడల్, వంశీ, పోరాటకమి టి నాయకులు ఎస్ పరశురం, ఎం రామకృష్ణ,కె బాలరాజు, టి.కొండలరావు,పి అరుణ్ కుమార్, ఎం.శోభన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత అఫిడవిట్ ఇస్తేనే సమాచారం ఇస్తాం



విశాలాంధ్ర - జియ్యమ్మ వలస : మండలంలో సోమవారం సమాచార హక్కు చట్టం ఆర్టిఐ దరఖాస్తు దారునితో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కర్రి ధర్మారావు వ్యక్తిగత అఫిడవిట్ ఇస్తేనే పూర్తి సమాచారం ఇస్తామని లేకుంటే ఇవ్వడం జరగదని తేల్చి చెప్పారు. వివరాలలోకి వెళితే విజయనగరం పట్టణం గాజుల రేగ కు చెందిన కూర్మదాసు గోపి మండలంలో 26 పంచాయితీల ఉద్యోగులు చేస్తున్న నిధులు రికార్డులలో పొందుపరచిన సమాచారం పంచాయితీలు వారిగా కావాలని గత నెల 1వ తేదీన సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. అందులో సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 4 (1) (బి)నకు సంబంధించిన 17 అంశాల సమాచారం కావాలని అక్టోబర్ 12 నుండి తమ కార్యాలయానికి వచ్చిన ఆర్టిఐ దరఖాస్తులు అందులో ఎన్నింటికి సమాచారం ఇచ్చిన వివరాలు గత ఎనిమిది సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం గ్రీవెన్స్ నుండి మీకు వచ్చిన దరఖాస్తులు ఫిర్యాదులు సలహాలు లేఖలు ఉత్తర ప్రత్యుత్తరాలు యొక్క పూర్తి వివరాలు 2015నుండి ఎంతమంది ఉద్యోగులు హెచ్ఆర్ఏ తీసుకున్నారు వారి పేర్లు వారి హోదా లతో కూడిన సమాచారం ఇటువంటి 14 అంశాలకు సమాచారం ఇవ్వాలని సోమవారం కార్యాలయానికి వచ్చి అడిగారు దీనికి సంబంధించి ఎంపీడీవో ధర్మారావు ఆదేశాల మేరకు 26 పంచాయితీలు కార్యదర్శులు సంబంధిత రికార్డులతో ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. కాగా తగు సమాచారం ఇచ్చేందుకు సిద్ధమయ్యారు కానీ వ్యక్తిగత అఫిడవిట్ ఇవ్వాలని అప్పుడే మీకు పూర్తి సమాచారం ఇవ్వగలమని ఆర్టిఐ దరఖాస్తు దారుని కి తేల్చి చెప్పారు. అయితే వ్యక్తిగత అఫిడవిట్ తేలేదని చెప్పి అక్కడ నుండి వెళ్లిపోయారు ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి కే.రామారావు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష దీపారాధన కార్యక్రమం



విశాలాంధ్ర - సీతంపేట : మండలం పులి పుట్టి లో గల ముకుడు పోలమ్మ దేవాలయం ఆవరణలో మూడవ సోమవారం కార్తీక మాసం సందర్భంగా లక్ష దీపారాధన కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొని దీపారాధన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సవర తోట ముఖలింగం, రామారావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కాఫీ కార్మికుల చర్చలు విఫలం.. సమ్మె కొనసాగింపు

విశాలాంధ్ర - చింతపల్లి : కాఫీ కార్మికుల సమస్యలపై గత నెలలో 10 డిమాండ్లతో కూడిన వినతి పత్రం సంస్థ యాజమాన్యానికి ఇవ్వడం జరిగిందని, ఈరోజు (10వ తేదీన) కాఫీ యాజమాన్యం కార్మికులను చర్చలకు ఆహ్వానించగా, క్షేత్రస్థాయి సిబ్బంది, క్రింది స్థాయి ఉద్యోగులను నియ మించాలని, 75 హెక్టార్లకు ఒక మనిషి ఎలా పనిచేస్తారని యూనియన్ ప్రతినిధులు అడగగా గత ఏడాది ఇదే అంశం పై ఆర్ ఎం సమక్షంలో జరిగిన ఒప్పందం మూడు నెలలలోపు నియమిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు నియమించకపోవడం ఏమిటని యూనియన్ ప్రతినిధులు ప్రశ్నించారు. ఈ అంశం ఎండి దృష్టిలో ఉందని చెపుతున్నారు తప్ప నియమించడం లేదన్నారు, కింద స్థాయి ఉద్యోగులను నియమించకుండా సంస్థ పరిరక్షించడం సాధ్యం కాదని యూనియన్ నాయకులు తేల్చి చెప్పారు, అలాగే వీడిఏ కరువు బత్యం పాయింట్లకు అనుగుణంగా రోజు కూలి రేట్లు, కేజీ పండ్ల రేట్లు పెంచాలని యూనియన్ ప్రతినిధులు కోరగా జీవో వచ్చాక అమలు చేస్తామని దాటవేత ధోరణితో యాజమాన్యం మాట్లాడారని యూనియన్ నాయకులు మండిపడ్డారు. పర్మినెంట్ క్వార్టర్సుల మరమ్మత్తు లు ప్రతిపాదనలు తప్ప ఎక్కడ అమలు చేసిన దాఖలాలు లేవన్నారు, సంస్థ రక్షణ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమ్మె కొనసాగిస్తున్నామని యూనియన్ ప్రతినిధులు తెలియజేశారు, ఏపీ ఎఫ్ డి సి యాజమాన్యం, పాడేరు డివిజనల్ మేనేజర్ కృష్ణ బాబు, చింతపల్లి డిఎం రత్న దీపిక, ఆర్వి నగర్, త్రిమూర్తులు రెడ్డి, నర్సీపట్నం సత్యం, పూర్వ డి యం మహేష్, కాఫీ కార్మిక సంఘం సిఐటియు ప్రతినిధులు, బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా అధ్యక్షులు, ఎల్ సుందర్రావు, జి సత్యనారాయణ సిఐటియు కాఫీ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, అధ్యక్ష కార్యదర్శులు కాఫీ కార్మిక సంఘం, రాజు, మోరి వెంకటగిరి, హెల్పర్ల సంఘం, రాజారావు, ఆర్ముగం, కనకవల్లి, కాంతమ్మ, వెంకటేష్, సింహాచలం, బాలకృష్ణ సుందర్ కుమార్ పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : పిజిఆర్ఎస్ అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. రెవిన్యూ సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సాధ్యమైనంత వరకు వెనువెంటనే సమస్యలు పరిష్కారించాలని కలెక్టర్ అధికారులకు సూ చించారు. సమస్యల పరిష్కారంతో అర్జీ దారులు సంతృప్తి చెందాలని, ఎట్టి పరిస్థి తిల్లోనూ అర్జీలు పునరావృతం కాకూడదన్నారు. సోమ వారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్‌కు అందిన 99 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏపీడిడిసిఎఫ్ఎల్ అధికారి మురళీధర్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సోమ వారం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఉన్నతాధికారి మురళీధర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్వతీపురంలో బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే రైతుకు లీటరుకు ఎక్కువ అమౌంట్ వచ్చేటట్లు చూడాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మురళీధర్ పార్వతీపురంలో సెంటర్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు.

కాసాపేట శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి శివాలయాన్ని దర్శించుకున్న డీసీసీబీ చైర్మన్

విశాలాంధ్ర - సీతానగరం : జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కిమిడి నాగార్జున సోమవారంనాడు మండలం లోని కాశాపేట గ్రామంలో గల శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి శివాల యాన్ని దర్శించుకున్నారు. పార్వతీపురం జిల్లాకేంద్రంలో జరిగే సమావేశానికి విచ్చేసిన ఆయన తిరుగు ప్రయా ణంలో ఈఆలయాన్ని దర్శించి శివున్నీ పూ జించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు తెంటు వెంకట అప్పల నాయుడు, తేలు చంద్రశేఖర్, తేలు తిరుపతి, రెడ్డి పకీరునాయుడు, తేలు కామేశ్వరరావు, ఎల్.గోపాల్, టి.సింహా చలం, మడక రాంబాబు, రెడ్డి ఎల్లంనాయుడు తదితర టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన డీసీసీబీ చైర్మన్

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లాలో సహకార సంఘాల నూతనఅధ్యక్షులు అందరితో సోమవారం నాడు నిర్వహించిన సమావేశానికి విచ్చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కిమిడి నాగార్జున జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డికి పూల బోకేను అందజేసి కొద్దిసేపు మాట్లాడారు.

విశాలాంధ్ర
పే 4
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
మంగళవారం 11, నవంబర్, 2025

అరకు చలి ఉత్సవాలను విజయవంతం చేయండి

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : 2026 సంవత్సరానికి గాను అరకు చలి ఉత్సవాలను జనవరి 3 మరియు 4 తేదీలలో ఉండవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గత సంవత్సరం ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ సంవత్సరం కూడా చలి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ?సోమవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా అధికారులతో ఉత్సవాల కార్యాచరణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు కీలక కార్యకలాపాలను అప్పగించారు.?మొదటి రోజు ఉత్సవాలు మారథాన్ రన్ తో ప్రారంభమవుతాయి. అనంతరం స్టాల్స్ ప్రారంభోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, జూనియర్, సీనియర్ చిత్రలేఖన పోటీలు జరుగుతాయని, అలాగే ?రెండవ రోజు సైక్లింగ్, లేజర్ షో, ఫైర్ షో మరియు వివిధ గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించే కార్నివాల్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. దీంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. దేశ నలుమూలల నుంచి కళాకారులను ఆహ్వానించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ఐటీడీఏల నుంచి స్టాల్స్ ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సైక్లింగ్ కోసం గ్రామీణ రహదారిని కలుపుతూ, పర్యాటక గమ్యస్థానాలు ఉండేలా, ఎలాంటి ప్రమాదాలు లేకుండా జాతీయ రహదారిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు పర్యాటకులకు, ప్రజలకు వీలుగా ఫుడ్ స్టాల్స్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొత్త పంటల సాగుపై కలెక్టర్ సమీక్ష

జిల్లాలో తెగుళ్ల మరియు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరగకుండా రైతులకు అధిక ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, డి.ఆర్.డి.ఏ., కాఫీ, డ్వామా, ఆగ్రో కార్పస్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాఫీ తోటలకు నష్టం కలిగిస్తున్న బెర్రీ బోరర్ వంటి తెగుళ్ల బెడదను దృష్టిలో ఉంచుకుని, రైతులను సిల్వర్ ఓక్ చెట్లకు బదులు ఇతర అధిక విలువైన పంటలు వేసేలా ప్రోత్సహించాలన్నారు. సిల్వర్ ఓక్‌కు ప్రత్యామ్నాయంగా లాభదాయకమైన పంటలు వేయించడం ద్వారా తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే నష్టాన్ని తగ్గించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. సంవత్సరం మొత్తం ఆదాయం వచ్చేలా అవకాడో, లిచీ, జాక్ ఫ్రూట్, స్వీట్ ఆరంజ్ వంటి పంటలపై దృష్టి పెట్టాలని ఉద్యాన, కాఫీ, ఆగ్రో కార్పస్ శాఖలను ఆదేశించారు. జిల్లాలోని ప్రాథమిక పంటలైన కాఫీ, నల్ల మిరియాల నాణ్యత తగ్గకుండా వాటిలో పోషకాలు పెంచే విధంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు.

నూతన గృహ లబ్ధిదారులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలోని 23 పంచాయితీల పీఎం జన్మన్ గ్రామీణ పిఎంఏవైజి 2.0 గృహాల లాబ్ది దారులకు బకాయి బిల్లులు చెల్లించాలని నూతన గృహ లబ్ధిదారులకు తక్షణమే నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక జడ్పీ అతిథి గృహం నుండి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు సోమవారం ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కుర్ర నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలుపుతూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా లో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ సిపిఎం పార్టీ మండల వైస్ ఎంపీపీ1 పాటుబోయి సత్యనారాయణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ మండలంలోనీ 23 పంచాయితీలలోనీ 4731 పీఎం జన్మన్ గృహ లబ్ధిదారులకు బకాయి బిల్లులు చెల్లించా వలస ఉన్నప్పటికీ బిల్లులు చెల్లించలేదన్నారు. పి ఎం ఏ వై జి 2.0 గ్రామీణ గృహ లబ్ధిదారులకు సుమారు 4800 మందికి జియో టేకింగ్ చేసి కేవలం 150 మంది కి మాత్రమే ఎలిజిబుల్ లిస్టులో చూపించడం దుర్మార్గమని ఖండించారూ. హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు పీఎం జన్మన్ గృహ లబ్ధిదారుల నుండి లంచాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు.మండల వైస్ ఎంపీపీ 1 సత్యనారాయణ మాట్లాడుతూ పిఏం జన్మన్ , గ్రామీణ ఆవష్ యోజన లబ్ధిదారుల బకాయిలుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ఆవాస్ యోజన 2.0 గృహాలను నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు , రెండు నెలల పాటు పీఎం జన్మన్ గృహాల బిల్లులు జమ కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. లబ్ధిదారులు నివాసం ఉంటున్నగృహాలు కూల్చివేసి ఆసరా కోసం చిన్నచిన్న షెడ్లు ఏర్పాటుచేసి నివాసముంటు ఇటీవల మంతా తుఫాన్ కు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యారని తెలిపారు. మండల గిరిజన సంఘం అధక్షుడు ఎం ఎం శ్రీను మాట్లాడుతూ అప్పులు చేసి గృహ నిర్మాణలు చేపట్టి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణాలకు కేటాయించిన నిధులతో పటు అదనంగా ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. మండల వ్యాప్తంగా పీఎం జన్మన్ గృహ లబ్ధిదారులు బిల్లులు రాక తీర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, గ్రామీణ ఆవాస్ యోజన గృహ నిర్మాణ పథకంలో అర్హులైన వారందరిని నిధులు కేటాయించి ఒక యూనిట్ కు 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఎం జన్మన్ బకాయిలతో పాటు, గ్రామీణ ఆవస్ యోజన గృహనిర్మాణ 2.0 పథకంలో అర్హులైన ఆదివాసి గిరిజనులందరికి నిధులు కేటాయించి ఒక్కొక్క గృహానికి 10 లక్షలు చెల్లించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామన్నారు హెచ్చరించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో మండల తాహసిల్దార్ భాస్కర్ అప్పారావు, హౌసింగ్ ఏఈ కృష్ణారావు లు స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, హౌసింగ్ ఉన్నత అధికారులకు, జిల్లా కలెక్టర్ నివేదికలు పంపుతామని హామీ ఇచ్చారు. త్వరలోనే గృహ లబ్ధిదారుల ఖాతాల్లో హౌసింగ్ బిల్లులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు గల్లెల నారాయణ పాంగి భీమరాజు సిఐటియు మండల కార్యదర్శి శంకర్రావు ఐద్వా మండల అధ్యక్షురాలు ఈశ్వరి గిరిజన సంఘం సిపిఎం నాయకులు గృహ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిసెంబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు?

విశాలాంధ్ర - దేవీపట్నం : డిసెంబర్ తో సర్పంచ్ ల పదవీ కాలం ముగుస్తుండటంతో డిసెంబర్లో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించ నుందనే ఊహగానాలు ఊపందు కున్నాయి.ఇందుకు మాధ్యమలలో హల్చల్ చేస్తున్న కొన్ని కథనాలు ఊహగానాలకు ఊటమిస్తున్నాయి. డిసెంబర్ 11నుంచి స్థానిక సంస్థల ఎన్నికలు అంటూ ప్రచారం జోరుగా సాగుతుంది. నిజానికి పాత సర్పంచ్ల ల ప దవీ కాలం పూర్తవుతుండడం తో ఇప్పుడు పెట్టుబడులు పెట్టిన రావనే ధోరణి లో పంచాయతీ ల్లో పారిశు ధ్య పనులు వీధి దీపాలు వంటివి చేపట్టకుండా వదిలేశారు కొత్తగా ఎన్నికైన సర్పంచులు చూసుకొంటారులే అని వదిలేశారు పంచాయతీ ల్లో పారిశుధ్యం లోపిస్తుంది వీధి దీపాలు వెలగటం లేదు అంతా అయోమయంగా ఉంది. ఇంక కొత్తగా ఏర్పడిన కృష్ణుని పాలెం పంచాయతీ విషయానికొస్తే గతంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో జగ్గంపేట ఎమ్మెల్యే కు ఓటేశారు అప్పుడు ఏజన్సీ నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే కు ఇక్కడ సంబంధం లేదనే విధంగా జరిగాయి. ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు కూడా అదే విధంగా జరిగితాయా అంటూ జనం గుసగుసలాడు కుంటున్నారు ఇంకా పొలాలకు పరిహారం అందక ఆధారాలన్నీ దేవీపట్నం పేరు మీదనే ఉండటం గమనార్హం. అదనంగా పంచాయితీ చేస్తే రిజర్వేషన్ ప్రకారం ఎవ్వరికి వస్తుందనేది ప్రశ్నర్థకం గా మారింది. దేవీపట్నం ఎన్నికలు జరిగేటప్పుడు ఎన్నికల ఖర్చులు నామమాత్రం గా జరిగేవి. ఇక్కడ ఎన్నికలకు లక్షల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఎలాగైనా నిర్థిష్ట సమయంలో ని ర్వహించడానికి ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. ఇప్పటికే జిల్లా అధికారులకు ఆదేశాలందాయి. డిసెంబర్ లేదా జనవరిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటి నుంచే అధికార పార్టీలో జోష్ కనిపిస్తుంటే.. ప్రతి పక్ష పార్టీలో నైరశ్యం నెలకొంది. ఇప్పటికే టీడీపీ లో పార్టీ అభ్యర్థిత్వం కోసం ఇప్పటినుంచె.. ప్రయత్నాలు మొదలెట్టేసారు. అయితే. రీజర్వేషన్ ఏ కులానికి వస్తుందో. తెలాల్సి సివుంది. మొట్టమొదటిసారిగా పంచాయతీ ఎన్నికలను ఈవీఎంల తో నిరహించవచ్చని అంటున్నారు. మరో కొద్దీ రోజుల్లో వార్డుల విభజన. రిసర్వేషన పనులు మొదలు పెడతారని తెలుస్తోంది. ఇప్పటివరకు గోకవరం మండలంలో 14 పంచాయతీలుండగా.ముంపు నుంచి వచ్చిన 21 గ్రామాలను రెండు పంచాయతీలుగా ఏర్పడనున్నాయి. ఇందులో దేవీపట్నం కాలనీ. ఆర్ అండ్ ఆర్ కాలనీలు కలిపి గోకవరం మండలం 16 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ని ర్వ హించడానికి ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. ఇప్పటికే జిల్లా అధికారులకు ఆదేశాలందాయి. డిసెంబర్ లేదా జనవరిలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటి నుంచే అధికార పార్టీలో జోష్ కనిపిస్తుంటే.ప్రతి పక్ష పార్టీలో నైరశ్యం నెలకొంది. ఇప్పటికే టీడీపీ లో పార్టీ అభ్యర్థిత్వం కోసం ఇప్పటినుంచె.. ప్రయత్నాలు మొదలెట్టేసారు. అయితే రీజర్వేషన్ ఏ కులానికి వస్తుందోతెలాల్సి సివుంది. మొట్టమొదటిసారిగా పంచాయతీ ఎన్నికలను ఈవీఎంల తో నిరహించవచ్చని అంటున్నారు. మరో కొద్దీ రోజుల్లో వార్డుల విభజన. రిసర్వేషన పనులు మొదలు పెడతారని తెలుస్తోంది. ఇప్పటివరకు గోకవరం మండలంలో 14 పంచాయతీలుండగా ముంపు నుంచి వచ్చిన 21 గ్రామాలను రెండు పంచాయతీలుగా ఏర్పడనున్నాయి. ఇందులో దేవీపట్నం కాలనీ. ఆర్ అండ్ ఆర్ కాలనీలు కలిపి గోకవరం మండలం 16 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి.

స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ బొమ్మినాయినిని అభినందించిన సహకార సంఘాల అధ్యక్షులు

విశాలాంధ్ర - పార్వతీపురం : ఇటీవల స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బొమ్మినాయిని లక్ష్మణరావును పార్వతీపురం నియోజకవర్గంలోని నూతనంగా ఎన్నికైన సహకార సంఘాలఅధ్యక్షులు పలువురు కలిసి అభినందనలు తెలిపారు. పార్వతీపురం లో జరిగిన సమావేశంలో పాల్గొన్న వారంతాటీడీపీ ఆవిర్భావం నుంచి లక్ష్మణరావు కష్టపడి పనిచేయడంతో పార్టీగుర్తించి మంచి పదవినిచ్చిందని వారంతా కొనియాడారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆశీస్సులతో తనకు ఈపదవి వచ్చినట్లు లక్ష్మణరావు వారికి తెలిపారు.

డీసీసీబీ చైర్మన్ ను సత్కరించిన నియోజకవర్గ టీడీపీ క్రియాశీలక నేతలు



విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లాలో సహకార సంఘాల నూతనఅధ్యక్షులు అందరితో సోమవారం నాడు నిర్వహించిన సమావేశానికి విచ్చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కిమిడి నాగార్జునను తెలుగుదేశం పార్టీ పార్వతీపురం నియోజకవర్గం లోని క్రియాశీలక నేతలంతా ఘనంగా సత్కరించారు. స్థానిక పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఆయనను ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచనల మేరకు స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మూడు మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శిలు, పురపాలక సంఘం నాయకులు. పాల్గొన్నారు

సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకం

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకమైందని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరరావు అన్నారు .సోమవారం చింతపల్లిలో ఏర్పాటుచేసిన నూతన ప్రెస్ క్లబ్ సమావేశంలో అనకాపల్లి జిల్లా తో పాటు అల్లూరి జిల్లా అధ్యక్షులు అధ్యక్ష , కార్యదర్శులు బి వెంకటేష్, ఏ ఖాదర్, పీడీ చక్రవర్తి, ఎస్.కె రహీం తోపాటు అనకాపల్లి జిల్లా నాయకులు త్రిమూర్తులు తో కలిసి ఆయన సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో భాగంగా ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిగా, పాత్రికేయులు పోషించే పాత్ర కీలకమైందన్నారు. ఏపీయుడబ్ల్యూజే కు చెందిన 10మంది పాత్రి కేయులు ఏపీడబ్ల్యూజే ఎఫ్ లో చేరడం సంతోష కరమన్నారు. పాత్రికేయ వృత్తి చాలా కష్టతరమైనప్పటికీ, కష్టాలను సైతం పక్కనపెట్టి ప్రజా సమస్యలు పరిష్కరించడంలోనే ప్రముఖ పాత్ర పోషించడంలో ముందు ఉంటారని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా వృత్తిపరంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లపై దృష్టి సారించ డమే కాకుండా ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్లి, సమస్యలు పరిష్కరించ బడేంతవరకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిడి చక్రవర్తి షేక్ రహీం, అనకాపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి వెంకటేష్ ఏ ఖాదర్, జిల్లా నాయకులు త్రిమూర్తులు అమీర్‌తో పాటు చింతపల్లి పాత్రికేయులు పడాల శ్రీనివాసరావు, షేక్ ఖాసిం వలి పి రాజుబాబు, ఉప్పల బంగారయ్య శెట్టి (రమేష్) కదుళ్ళ శ్రీనివాసరావు, గుర్రం సోమరాజు వంతల బాలరాజు సిహెచ్ తాతారావు పాల్గొన్నారు.

జీసీసీ ద్వారా నాణ్యమైన వస్తు విక్రయం

జాయింట్ కలెక్టర్, ఇంచార్జి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో జిసిసి ద్వారా నాణ్యమైన వస్తువులను విక్రయించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. జన్ జాతీయ గౌరవ దినోత్సవం వేడుకలలో భాగంగా సోమవారం పార్వతీపురం గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గిరిజన సంతను జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 15 వరకు జన్ జాతీయ గౌరవ దినోత్సవం వేడుకలలో భాగంగా బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను జరుపుకుంటు న్నామని అన్నారు. ఈ సందర్భంగా నేడు గిరిజన సంతను నిర్వహించడం జరిగిందన్నారు. గిరిజనులు పండించిన పంటను జిసిసి ద్వారా కొనుగోలు చేస్తామని అన్నారు. కొనుగోలు చేసిన వస్తువులను జిసిసి ద్వారా విక్రయించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల వద్ద నాణ్యమైన వస్తువులు లభిస్తాయని ప్రతీ ఒక్కరు జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేయడం వల్ల వారికి సరైన ధర లభించేలా ప్రోత్సహించడమే లక్ష్యమని పేర్కొన్నారు. బయట కొనుగోలు చేసే వస్తువులకు జిసిసి ద్వారా కొనుగోలు చేసిన వస్తువులను పోల్చి చూసుకోవాలని సూచించారు. అటవీ ఉత్పత్తులను సేకరించే సరైన పద్ధతులు, నాణ్యత ప్రమాణాలు, మరియు సరుకులలో నకిలీవి, మంచివి గుర్తించే విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ?గిరిజనులు దళారుల నుండి మోసపోకుండా రక్షించడమే ఈ గిరిజన సంత యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రైవేట్ వర్తకుల వద్ద కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జాయింట్ కలెక్టర్ సందర్శించారు. స్థానికులు సంతలో కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్టు అధికారి మురళీధర్, జిసిసి డివిజన్ మేనేజర్ జె. రామారావు, పార్వతీపురం జిసిసి మేనేజర్ యం. సాంబశివరావు, జిఎల్ పురం మేనేజర్ ఎస్. రాము, సాలూరు మేనేజర్ సి హెచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

మద్దెగరువును మండలంగా చేయండి : గిడ్డి ఈశ్వరి



విశాలాంధ్ర - జి.మాడుగుల : పెదబయలు మండలాలకు చెందిన 10 పంచా యతీల ప్రజలు సోమవారం తెలుగు దేశం పార్టీ పాడేరు ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు లిశ్రీమతి గిడ్డి ఈశ్వరిలి ఆధ్వర్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ గారికి వినతిపత్రం అందజేశారు. మద్దగరువు ప్రాంతానికి కేంద్రంగా ఉన్న చుట్టుపక్కల గ్రామాలైన పెదబయలు మండలంలో ఏడు పంచాయతీలు, జి.మాడుగుల మండలంలో మూడు పంచాయతీల ప్రజలు కలెక్టర్ ను కోరారు. పెదబయలు మండలానికి చెందిన జామగూడ, ఇంజరీ, గిన్నెలకోట, బొంగరం, లింగేటి, గుల్లెలి, కుంతుర్ల, జి.మాడుగుల మండలానికి చెందిన కిల్లంకోట, బోయితిలి, నుర్మతి చెందిన ప్రజలు మద్దెగరువును మండలాన్ని చేయాలని కోరుతూ వారికున్న సమస్యలను వివరిస్తూ వినతి పత్రాన్ని లిగిడ్డి ఈశ్వరిలి ఆధ్వర్యంలో కలెక్టర్ కు అందజేశారు. సమీప పంచాయతీలకు మద్దెగరువు కేంద్రంగా ఉండేలా మండలాన్ని చేస్తే తమకు ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలియజేశారు. కిల్లం కోట, బోయతలి, మద్దెగరువు నుర్మతి పంచాయతీలకు చెందిన ప్రజలకు జి.మాడుగులు మండల కేంద్రం దూరంగా ఉందని అలాగే పెదబయలు కూడా ఆ ఏడు పంచాయతీలకు దూరం కావడంతో ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యను అర్థం చేసుకొని మద్దెగరువు కేంద్రంగా మండలం ప్రకటించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పాడేరు పి ఎస్ ఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ (బుజ్జి) , జి. మాడుగుల ఎంపీపీ లోంబారి అప్పలరాజు, పది పంచాయతీల సర్పంచులు లసంగి మాలన్న, జామిగూడ సర్పంచ్ తెరవాడ వెంకటరావు, ఇంజనరీ సర్పంచు కొర్ర జాను, కిల్లం కోట సర్పంచ్ బుటారి శంకర్, కుంతుర్ల సర్పంచ్ సూరిబాబు, పిసా కమిటీ ఉపాధ్యక్షులు వంతల కామేశ్వరరావు, కొలవార లక్ష్మయ్య, కిల్లో శ్రీను, పూజారి రాజు, పూజారి సత్యరావు, నాగమనాయుడు, కనకయ్య, లుంగీర్ బాలన్న, లొంబూరు బాలన్న, ఇనామియల్ రాజ్, నాగరాజు, కొండపల్లి రాంబాబు, పది పంచాయతీ సంబంధించినటువంటి గ్రామస్థాయి పెద్దలు అన్ని పాటలు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

అల్లూరి ఏజెన్సీకి కొత్త ఆర్టీసీ బస్సులను మంజూరు చేయండి

రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రిని కోరిన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు..!

విశాలాంధ్ర - జీకే వీధి : అల్లూరి జిల్లా పాడేరు ఆర్టీసీ డిపో నుండి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళుతున్న బస్సులు మార్గ మధ్యలోనే ఆగిపోతుండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి స్పందించి అల్లూరి జిల్లా పాడేరు ఆర్టీసీ డిపోకు కొత్త బస్సులను మంజూరు చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి వైసిపి నాయకుడు పసుపులేటి బాలరాజు కోరారు ఈ మేరకు రాష్ట్ర రోడ్ల రవాణా శాఖ మంత్రి కి ఆయన ఒక వినతి పత్రాన్ని పంపించారు. పాడేరు ఆర్టీసీ డిపో నుండి వివిధ ప్రాంతాలకు వెళుతున్న బస్సులు మార్గమధ్యలోనే ఆగిపోతుండడం తరచుగా రిపేర్లు వస్తుండడం తిరుగుతున్న బస్సులన్నీ పాతకాలంనాటివి కావడం వలన ఎక్కడ బడితే అక్కడ నిలిచిపోతున్నాయని దీనివలన ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఆయన అన్నారు. పురాతన కాలం నాటి బస్సులను పాడేరు ఆర్టీసీ డిపో కేటాయించి గిరిజన ప్రాంతంపై చిన్న చూపు చూస్తున్నారని ఇది ఏమాత్రం తగదని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి స్పందించి అల్లూరి ఏజెన్సీ ప్రాంతానికి కొత్త బస్సులను మంజూరు చేయాలని ఆయన కోరారు తరచుగా ఎక్కడబడితే అక్కడ బస్సులు ఆగిపోవడం వలన గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని వీరి బాధను అర్థం చేసుకొని వెంటనే కొత్త బస్సులను మంజూరు చేయాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కోరారు.

పౌష్టికాహారమే ఆరోగ్యానికి ఔషధం : ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్



విశాలాంధ్ర - బెలగాం : ఆరోగ్యానికి పౌష్టికాహారం, పరిశుభ్రత ప్రాధాన్యతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి.జగన్ మోహన రావు పేర్కొన్నారు. ఈ మేరకు బెలగాంలో గల సాంఘిక సంక్షేమ కళాశాల హాస్టల్ 2 ను వైద్య సిబ్బందితో కలిసి సోమవారం సందర్శించారు. హాస్టల్, వైద్య సిబ్బందితో సమీక్షించి విద్యార్థుల ఆరోగ్య వివరాలపై తెలుసుకున్నారు. రక్తహీనతతో ఎవరైనా ఉన్నారా అని ఆరా తీసి హిమోగ్లోబిన్ నివేదికలు తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయిస్తున్నారా, హాస్టల్ లో త్రాగు నీరు, పరిశుభ్రతపై అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం సక్రమంగా తీసుకోవాలని, ఫాస్ట్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతో వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని వివరించారు. రక్తహీనత, సీజనల్ వ్యాధులు వాటి లక్షణాలపై అవగాహన కల్పించారు. బిఎంఐ, రోగ నిరోధకశక్తి పై తెలియజేశారు. అలాగే మానసిక ఆరోగ్యం ప్రభావం, వాటిని అధిగమించడంపై అవగాహన కల్పించారు. హాస్టల్, వైద్య సిబ్బంది సమన్వయంతో ఉంటూ విద్యార్థులలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు బి. పుష్ప, జయగౌడ్, హెచ్.డబ్ల్యు.ఓ కుమారి రాణి, ఎఎన్ఎం సావిత్రి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌ల పర్యటన

విశాలాంధ్ర - వై.రామవరం : అల్లూరి జిల్లా వై.రామ వరం మండలం లో సోమవారం ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ మరియు ఐఆర్ ఎస్‌లు పర్య టనలో బాగంగా 12 మంది ట్రైనీ ఐఏఎస్, పలు గ్రామాలు సందర్శించారు. నోడల్ అధికారి ఎంపీడీవో బాపన్న దొర ఆద్వర్యం లో మండల పరిషత్ కార్యాలయం లో పలు శాఖల అధికారులు తో సమావేశమై ఆయా శాఖలలో అవలంబిస్తున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరపుశంతలో పలు ఉత్పత్తులను పరిశీలించారు. యార్లగడ్డలో సర్పంచ్ పల్లాల పద్మావతి ఆద్వర్యం లో గిరిజనులు వీరికి సంప్రదాయ రీతి లో స్వాగతం పలికారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం పీహెచ్‌సీలో గర్భిణీలకు తనిఖీలు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో పి ఎం ఎస్ఎంఏ ప్రోగ్రాంను నిర్వహించారు. 50 మంది గర్భిణీ స్త్రీలకు పరిశీలించి సూచనలు చేశారు. రక్తహీనత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఎప్పుడు ఎటువంటి సమస్య ఏర్పడిన వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్య క్రమంలో వైద్యసిబ్బంది, పర్యవేక్షకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో జోడెడ్ల మాదిరిగా ముందుకు సాగుతున్న అభివృద్ధి, సంక్షేమాలు

టీడీపీ మండల సమావేశంలో సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు

విశాలాంధ్ర - చింతపల్లి : కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా ముందుకు సాగుతున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు అన్నారు. స్థానిక గిరిజన ఉద్యోగ భవన్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం టిడిపి మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకురాలు బేత నూకరత్నం హఠాన్మరణం ను గుర్తు చేసుకుంటూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ముందుగా ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రతి నెల 5వ తేదీన మండలంలోని ప్రతి పంచాయితీ స్థాయిలో గ్రామ కమిటి అధ్యక్షుల ఆధ్వర్యంలో గ్రామ కమిటి సమావేశం ఏర్పాటు చేసి, ఆ పంచాయితీలో నెలకొన్న సమస్యలపై ఆయా పంచాయతీలలో పార్టీ నాయకులకు అందిన స్థానిక సమస్యలపై ప్రతినెలా 10వ తారీఖున నిర్వహిస్తున్న మండల సమావేశంలో తీర్మానం చేసి ఆ సమస్యలను సంబంధిత అధికారులు, పాలకుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ఎన్నో సమస్యలు, సమస్యలుగానే ఉండేవన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన విషయం మరువకూడదన్నారు. ప్రతిచోట రక్షిత త్రాగు నీరు, సాగు నీరు సిమెంటు రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఆ నిధుల ద్వారానే ఈరోజు ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. నాటి ప్రభుత్వంలో సంక్షేమం పేరిట అభివృద్ధిని విస్మరించిన వైసీపీకి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. నేడు జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కూటమి ప్రభుత్వం విడుదల చేసిన నిధులేనని ప్రతి ఓటరుకు తెలుసని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థులను గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పార్టీ శ్రేణులకు ఆయన దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు హశ్వంత్, మండల ప్రధాన కార్యదర్శి ఆంధ్రాబు లక్ష్మణ్, పిఎసిఎస్ డైరెక్టర్ అప్పలకొండ, నాయకులు నాగం నాయుడు, మర్రి మంగులు, అప్పారావు, షేక్ ఖాసిం వల్లి, మధు, సుబ్బారావు, సురేష్, ఎం రాజబాబు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.